# ప్రజాశక్తి

మంగళవారం 26 మార్చి 2024

8 పేజీలు




ఎన్‌టిఆర్



కృష్ణా

# పొత్తుతో చిక్కులు

- అవనిగడ్డ సీటు 'మండలి'కి ఇవ్వాలని టిడిపి డిమాండ్
- రాజీనామాలకు సిద్ధమవుతున్న తమ్ముళ్లు
- విజయవాడ పశ్చిమ సీటు బిజెపికి !
- జనసేనకు కేటాయించాలని పోతిన నిరవధిక దీక్షలు

**ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి**



మండలి బుద్ధప్రసాద్

టిడిపి, బిజెపి, జనసేన మధ్య కుదిరిన పొత్తు పలు నియోజకవర్గాల్లో కొత్త చిక్కులను తెచ్చిపెడుతోంది. పొత్తులో భాగంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం సీటును బిజెపికి కేటాయిస్తున్నట్లు వస్తున్న ప్రచారాన్ని ఖండిస్తూ జనసేనకే ఈ సీటు కేటాయించాచి, పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్‌కు టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం నిరవధిక దీక్షలు ప్రారంభించారు. జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో పార్టీ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు దీక్షలు చేపట్టారు. అలాగే కృష్ణాజిల్లా అవనిగడ్డ టికెట్‌ను టిడిపికి కేటాయించి మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్‌కు టికెట్ ఇవ్వాలని ఆ పార్టీ నేతలు డిమాండ్ చేశారు. అవనిగడ్డలోని మండలి ఇంటి వద్ద సమావేశమైన టిడిపి నేతలు మాట్లాడుతూ బుద్ధప్రసాద్‌కు టికెట్ ఇవ్వకపోతే పార్టీకి రాజీనామా చేస్తామని హెచ్చరించారు. పొత్తులో భాగంగా అవనిగడ్డను జనసేనకు కేటాయించడంపై అసంతప్తి వ్యక్తం చేశారు. పొత్తు ధర్మానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న టిడిపి నేతల తీరుపట్ల అవనిగడ్డ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అవనిగడ్డ అసెంబ్లీ సీటు జనసేనకు కేటాయించడంపై టిడిపి కూటమిలో చిచ్చు రాజుకుంటోంది. జిల్లాలో కేటాయించిన సీట్లలో అభ్యర్థులను ప్రకటించలేని పరిస్థితిలో ఉన్న ఆ పార్టీకి తాజాగా టిడిపి అవనిగడ్డ నియోజకవర్గ నేతలు షాక్ ఇచ్చారు. టిడిపికే అవనిగడ్డ సీటు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. టిడిపి అధిష్టానం సీటు ఇవ్వకున్నా మాజీ మంత్రి, డిప్యూటీ స్పీకర్ బుద్ధప్రసాద్‌ను ఇండిపెండెంట్‌గా రంగంలో దించేందుకు ఆ పార్టీ నేతలు పావులు కదుపడం జనసేన నాయకులు కార్యకర్తలను ఆందోళనకు గురిచేస్తోంది.

అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గంలో 1972 సంవత్సరం నుంచి మండలి కుటుంబం ప్రత్యక్ష రాజకీయాల్లో ఎన్నికల్లో పోటీ చేస్తోంది. 2009 వరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా మండలి వెంకటకృష్ణారావు, ఆయన కుమారుడు బుద్ధప్రసాద్‌లు పోటీ చేశారు. రాష్ట్ర విభజన తర్వాత జరిగిన రాజకీయ (మిగతా 7లో)

## పశ్చిమ నుంచి సుజనాచౌదరి ?

### పొత్తుల పేరుతో జనసేనకు తీవ్ర అన్యాయం



నిరవధిక దీక్షలు చేస్తున్న ఆ పార్టీ నేత పోతిన వెంకట మహేష్, పార్టీ శ్రేణులు

**ప్రజాశక్తి-విజయవాడ ప్రతినిధి**

విజయవాడ పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటి వరకు ఈ స్థానాన్ని జనసేనకు కేటాయించాలని ఆ పార్టీ అధ్యక్షులు పవన్‌కల్యాణ్ పట్టుబడుతూ వచ్చారు. తాజాగా ఈ స్థానాన్ని బిజెపికి కేటాయించడానికి నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. మాజీ కేంద్ర మంత్రి సుజనాచౌదరిని బిజెపి అభ్యర్థిగా రంగంలోకి దింపేందుకు సన్నాహాలు జోరుగా సాగుతున్నాయి. తొలుత విజయవాడ ఎంపిగా సుజనా చౌదరి బరిలోకి దిగుతారని ఆ పార్టీలో ప్రచారం జరిగింది. గతంలో పార్టీ పెద్దలు ఆదేశిస్తే విజయవాడ ఎంపిగా పోటీ చేస్తానని సుజనా చౌదరినే స్వయం ప్రకటించడంతో, దీనికి బలం చేకూరినట్టైంది. ఆ తరువాత విజయవాడ ఎంపి స్థానం కాకుండా ఏలూరు పార్లమెంట్ స్థానం సుజనా కోరుతున్నట్లు కూడా ఆ పార్టీల్లో ప్రచారం జరిగింది. అలా మొదలైన సుజనా ఎంపిక చివరకు విజయవాడ పశ్చిమ అసెంబ్లీ నియోజక వర్గం వద్దకు వచ్చి ఆగింది. సుజనా చౌదరి టిడిపి నుంచి గతంలో రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఎన్‌డిఎ ప్రభుత్వంలో ఆయన సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ సహాయ మంత్రిగా పని చేశారు. తర్వాత బిజెపిలోకి మారారు. సుజనా చౌదరిది ఎన్టీఆర్ జిల్లా కంచికర్ల మండలం. ఆయన హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. మరో వైపు ఈ స్థానాన్ని జనసేనకు కేటాయిస్తారని ఆ పార్టీ వర్గాలు భావించాయి. గతంలో అక్కడ పోటీ చేసి ఓడిపోయిన పోతిన మహేష్‌కు సీటు దక్కొచ్చని అంతా భావించారు. దాని కోసం ఆయన గత ఐదేళ్లుగా ఆ నియోజక వర్గాన్ని అంటిపెట్టుకుని ఉన్నారు. పొత్తుల్లో భాగంగా బిజెపికి కేటాయిస్తారని సంకేతాలు అందడంతో ఇటీవల తాను విజయవాడ పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గంతో పాటు ఎన్టీఆర్ జిల్లాలో జనసేన పార్టీ కోసం ఎంతో కష్టపడ్డానని, విజయవాడ పశ్చిమ స్థానం తనకు కేటాయించాలని అడగడంలో న్యాయం ఉందని, పవన్ కల్యాణ్ తనకు న్యాయం చేస్తారని పోతిన మహేష్ ప్రకటించారు. జనసేనకు కాదని బిజెపికి సీటు కేటాయిస్తున్నారని ప్రచారం జరగడంతో సోమవారం నుంచి పోతిన నిరవధిక దీక్షలకు దిగారు. ఈ నేపథ్యంలో ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు సుజనా చౌదరికి ఏమేరకు సహకరిస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది. మరో వైపు బిజెపికి (మిగతా 7లో)



## పల్లె గొంతెండుతోంది..!

- గ్రామాల్లో దాహం కేకలు
- ఎన్నికల విధుల్లో అధికారులు బిజీబిజీ

**ప్రజాశక్తి-గన్నవరం:** వేసవి ఆరంభంలోనే పల్లెల్లో తాగునీటి సమస్యలు అధికమయ్యాయి. బిందెడు నీరందక జనం ఇబ్బందులు పడాల్సి వస్తుంది. నీటి సమస్య పరిష్కారించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. వారంతా ఎన్నికల పనిలో ఉండటంతో జనాల సమస్యలు పట్టించుకునే నాధుడు లేక పల్లె గొంతెండుతోంది. ఇదీ గన్నవరం మండలంలోని వివిధ పల్లెల్లో తాగునీటి కోసం జనం పడుతున్న తిప్పలు. మండలంలోని 21 గ్రామ పం చాయతీలు ఉన్నాయి. వాటిలో 7 పంచాయతీలు డెల్టా కింద ఉండగా 14 పంచాయతీలు మెట్టలో ఉన్నాయి. వేసవి కాలం వచ్చిందంటే మెట్ట గ్రామాల్లో భూగర్భ జలాలు తగ్గిపోయి తాగు నీటి సమస్య వస్తుంది. మెట్ట గ్రామాల్లో తాగునీటి సమస్యను తీర్చదానికి కోట్లాది రూపాయలతో ఏర్పాటు చేసిన తెం పల్లి, అల్లాపురం పైలెట్ స్కీంలు నీరు లేక మూతపడ్డాయి. దీంతో పైలెట్ పథకం ఉండీ ఉపయోగం లేకుండా పోయిందని జనాలు వాపోతున్నారు. బోర్లలో నీరు తగ్గుముఖం పట్టడంతోపంపుల్లో నీరు ఫుల్ గా రావడం లేదు. ఇప్పుడే ఇలాంగుంటే మేలో పరిస్థితి ఏవిధంగా ఉంటుందోనని భయపడుతున్నారు. కేసరపల్లి సుందరయ్య కాలనీలో నీరు చాలక జనాలు అగచాట్లు పడుతున్నారు. బోర్లున్నా పూర్తిగా నీరు ట్యాంకులకు ఎక్కడం లేదని ఫలితంగా పూర్తిగా నీరు వదలడానికి ఇబ్బంది అవుతుందని సిబ్బంది చెబుతున్నారు. వేసవి రాకముందే నీటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవ డం లేదని (మిగతా 7లో)

## పవన్‌కళ్యాణ్‌ను కలిసిన ఎంపి బాలశౌరి

### మచిలీపట్నం సీటు సందేహమే !

**ప్రజాశక్తి-కృష్ణా ప్రతినిధి:** జనసేన పార్టీలో చేరిన వైసిపి మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభేనేని బాలశౌరి సోమవారం పవన్ కళ్యాణ్‌ను కలిశారు. జనసేన తరపున మచిలీపట్నం ఎంపి అభ్యర్థిగా బాలశౌరి పోటీ చేస్తారని ప్రచారం జరుగుతోంది. అయితే ఈ ప్రచారానికి విరుద్ధంగా మచిలీపట్నం నుండి జనసేన అధినేత పవన్‌కళ్యాన్ సోదరుడు, సినీ నటుడు నాగబాబు పోటీ చేస్తారని తెలిసింది. దీంతో బాలశౌరిని అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీ చేయాలని పవన్ కళ్యాణ్ కోరినట్లు తెలిసింది. అయితే ఇందుకు బాలశౌరి ఒప్పుకున్నారా లేదా అన్న విషయం తెలియాల్సి ఉంది.

## గుంటూరు బాపనయ్యకు నివాళులు

... వార్తలు లోపలి పేజీల్లో



విజయవాడ వజ్రగ్రౌండ్స్‌లో నిర్వహించిన హోలీ వేడుకల్లో యువతీ యువకులు

## పలుచోట్ల హోలీ సంబరాలు

వార్త 8లో



## రంజాన్ దీక్షల వేళలు

ఇఫ్తార్ : మంగళవారం సాయంత్రం 6.33

సహర్ : బుధవారం ఉదయం 4.54

## పేటలో టిడిపి శంఖారావం

**ప్రజాశక్తి - జగ్గయ్యపేట :** రాష్ట్ర టిడిపి ఆదేశాల మేరకు శంఖారావం కార్యక్ర మంలో భాగంగా పట్టణం లోని డివిఆర్ నగర్‌లో సోమవారం టిడిపి నేతలతో కలిసి శంఖా రావం కార్య క్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ టిడిపి, బిజెపి, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి బాండ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో గింజుపల్లి రమేష్, మైనేని రాధాకృష్ణ, కొల్లి మార్షల్ స్టాలిన్, మీసాల చిట్టిబాబు, అట్లూరి వెంకటేశ్వరరావు, డి.వి.ఆర్ నగర్ వాసులు పాల్గొన్నారు.

## స్టీల్ గిన్నెల పంపిణీ

**ప్రజాశక్తి - జగ్గయ్యపేట :** పట్టణంలోని హోలీ పండుగ సందర్భంగా ప్రముఖ వ్యాపారవేత్త, 'శ్రీ మణికంఠ స్టీల్ ఎంపోరియం' యన్నాకుల రాంబాబు రంగులు చల్లుకునేందుకు ముందురోజు సాంప్రదాయ బద్ధంగా శుభాకాంక్షలు తెలిపిన సుగాలి మహిళలకు పండుగ బహుమతిగా సోమవారం స్టీల్ డిష్ గిన్నెలను మనుమడు శ్రితన్, కుటుంబ సభ్యులుతో కలిసి అందజేశారు. 12 సంవత్సరాల నుండి ప్రతి ఏటా స్టీల్ వస్తువులను బహుమానంగా మహిళలకు అందజేస్తున్నారు. 1200 మందికి ఈ గిన్నెలను అందజేశారు.



దారిని మూసివేసి నిర్మిస్తున్న గోడ ఇదే...

## గోడ నిర్మాణాన్ని ఆపండి : గ్రామస్తులు

**ప్రజాశక్తి - వీరులపాడు :** మండలం లోని అల్లూరు గ్రామం పంచాయతీ పరిధిలోని పంచాయతీ రహదారికి అడ్డంగా గోడ నిర్మిస్తూ ప్రశ్నించిన వారిపై కేసులు పెడతామని బెదరిస్తు న్నారు కొందరు. ఈ విషయమై సంబంధిత అధికారులు కలించుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. అల్లూరు గ్రామంలో సర్వే నెంబరు 88/3లో 30 సంవత్సరాల నుంచి అనేక కుటుంబాలు అక్కడే నివాసం ఉంటూ జీవన కొనసాగిస్తున్నాయి. స్థానికులు ఈ మార్గంలోనే రాకపోకలు సాగిస్తుంటారు. ఉన్నపాటుగా ఇదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఈ మార్గాన్ని మూసివేసేందుకు గోడను నిర్మిస్తున్నారు. అడ్డుకోవాలని ప్రయత్నించిన వారిని కేసులు పెడతామంటూ బెదిరిస్తున్నారు. అధికారులకు ఈ విషయమై ఎన్నిసార్లు విన్నవించినా సమస్య పరిష్కారం కాకపోగా రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి నిర్మాణం చేపట్టిన గోడ తొలగించి రాకపోకలకు సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

## సంగీత విభావరితో భగత్‌సింగ్‌కు నివాళి

**ప్రజాశక్తి - విజయవాడ :** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక, తెలుగు కళావాహిని, జీఆర్కే- పోలవరపు సాంస్కృతిక సమితి సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం కౌతా పూర్ణానందం సత్రంలో సినీ, దేశభక్తి సంగీత విభావరి నిర్వహిం చారు. కార్యక్రమానికి ముందు భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమ ప్రధాన నిర్వాహకుడు, కళావాహిని అధ్యక్షుడు చిట్టిబాబు అధ్యక్షతన జరిగిన సభలో 'వేదిక' జాతీయ అధ్యక్షుడు కోట వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఓటేసేముందు దేశ పరిస్థితులను, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ఒక్కసారి స్మరణకు తెచ్చుకోవాలని ఓటర్లకు విజ్ఞప్తిచేశారు. అనంతరం గాయనీ గాయకులు అమలారాణి, దుర్గా నాగమణి, శ్యాం ప్రసాద్, డేవిడ్ రాజు తదితరులు గేయాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఎం జిల్లా అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ జి.వి.రంగారెడ్డి తదితరులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ మేకప్ ఆర్టిస్ట్ అడివి శంకరరావును నిర్వాహకుల పక్షాన డేవిడ్ రాజు, జ్ఞానకిషోర్, చిట్టిబాబు, వెంకటేశ్వరరెడ్డి, రంగారెడ్డి సత్కరించారు.

# రూ.12.14 లక్షల సొత్తు స్వాధీనం

**ప్రజాశక్తి - తిరువూరు**

సార్వత్రిక ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చిన ఈనెల 16వ తేదీ దగ్గర నుండి నేటి వరకు తిరువూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో వివిధ టీమ్‌లు జరిపిన తనిఖీల్లో నగదు, వస్తు రూపంలో రూ.12.14 లక్షలు సీజ్ చేసినట్లు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, అర్‌డిఒ మాధవి తెలిపారు. సరైన ఆధారాలు లేవని గుర్తించిన నగదు రూ.5,60,000, సుమారు రూ. 4.13 లక్షల విలువ గల 829.93 లీటర్ల లిక్కర్, సుమారు రూ.2.40 లక్షల విలువగల 4475 గ్రాముల వెండి వస్తువులు మొత్తం రూ.12.14 లక్షలు సీజ్ చేసినట్లు ఆమె వెల్లడించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై తిరువూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైనట్లు చెప్పారు. నియోజకవర్గంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలలో ఉన్నందు న వివిధ రాజకీయ పార్టీలు, ఇతర ఏవిధమైన కుల, మతపరమైన సమావేశాలతో సహా ర్యాలీలు, ఇంటింటి ప్రచారాలు చేయాల్సిన వారు, వాహనాలకు జెండాలు, బ్యానర్లు కట్టాలని అనుకుంటే రిటర్నింగ్ అధికారి అనుమతి పొందాలన్నారు.

## ర్యాంప్ ఏర్పాటుకు రూ. 25,116 విరాళం

**ప్రజాశక్తి - జగ్గయ్యపేట:** మండలంలోని తిరుమలగిరి గ్రామములో పవిత్ర పుణ్య క్షేత్రం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం దర్శనానికి వచ్చే పెద్దవాళ్లకు, వికలాంగులకు మెట్టులు ఎక్కటానికి ఇబ్బంది లేకుండా దాతల సహకారంతో రాంప్ ఏర్పాటు చేయటంలో భాగంగా దానికి విరాళంగా బెంగళూరుకు చెందిన దాములూరి శ్రీనివాస్ ఆదిత్య, అనిత దంపతులు వారి తండ్రి దాములూరి వెంకట అప్పారావు లతో కలిసి రూ.25,116 చెక్‌ను ఆలయ చైర్మన్ కొమరగిరి భరద్వాజ్‌కి అందజేశారు.

## వ్యవసాయంపై రైతులకు శిక్షణ

**ప్రజాశక్తి - జగ్గయ్యపేట:** మండలంలోని గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రంలో సేంద్రియ, సహజ వ్యసాయంపై 6 రోజుల శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా మొదటి రోజు సోమవారం రైతులకు నేల ఆరోగ్యం పెంపొందించుకునేందుకు అవలంబించాల్సిన పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.కృష్ణంరాజు మాట్లాడుతూ సహజ, సేంద్రియ వ్యసాయం వైపు దేశం ఎందుకు చూస్తుందో వివరించారు. డా. పి ఏం శివ ప్రసాద్, ఎస్. ఎం. ఎస్ (సేద్య విభాగం) ప్రకతి వ్యవసాయ పద్ధతులు, సేంద్రియ వ్యవసాయ పద్ధతులు, రసాయన వ్యవసాయంలో పాటించాల్సిన విధానాలు, రసాయన పద్ధతి పాటించే రైతులు సేంద్రియ వ్యవసాయం వైపుకు రావాలి అనుకున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. రైతు వారి పద్ధతుల్లో అజోల్లా తయారీ, వాన పాముల ఎరువుల తయారీ, నాణ్యమైన కంపోస్టు ఎరువు తయారు చేయు పద్ధతులను ప్రాక్టికల్స్ రూపంలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి 30 మంది రైతులు హాజరయ్యారు.

## బహిరంగ వేలంలో రూ.1.81 కోట్ల ఆదాయం

**ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు :** స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి వివిధ రకాల బహిరంగ వేలం పాటలు ద్వారా 1,81,01,050ల ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి డిప్యూటీ కలెక్టర్ కె.రమేష్ నాయుడు తెలిపారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో ఆలయం వద్ద ఒక సంవత్సరం పాటు వివిధ రకాల పాటలు నిర్వహించి కొనేందుకు లైసెన్స్ హక్కులు పొందేందుకు బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. ఈ వేలం పాటల్లో యాత్రికులు ద్వారా తలనీలాలు పోగు చేసుకోను హక్కును ఏలూరు పట్టణానికి చెందిన శ్రీ శ్రీనివాస హెయిర్ ఇండస్ట్రీస్ వారు రూ.1,30,18,050 లకు, కొబ్బరి చిప్పలు పోగు చేసుకోను హక్కును గ్రామానికి చెందిన పచ్చల శివ ప్రసాద్, రూ.13,45,000లకు, అమ్మవారి సత్రం సెంటర్‌లో గల దుకాణ సముదాయాలను గ్రామానికి చెందిన పచ్చల శివ ప్రసాద్ రూ.1,09,000లు, శ్రీ గోకులం వద్ద పచ్చి గడ్డి విక్రయించే హక్కును గ్రామానికి చెందిన కె.రవిబాబు రూ.10,18,000 లకు, ఆలయ ప్రాంగణంలో ఫొటోలు తీసి యాత్రికులకు విక్రయించే హక్కును గ్రామానికి చెందిన నూతలపాటి రాంబాబు రూ.10,01,000లకు, యాత్రికులు సెల్‌ఫోన్లు భద్రపరిచే లైసెన్స్ హక్కును గ్రామానికి చెందిన పి.సీతా రామారావు రూ.13,01,000లకు, చిన్న తీర్థం శుభ్రపరచు లైసెన్స్ హక్కును గ్రామానికి చెందిన చిరంజీవి రూ.3,09,000లకు హెచ్చు పాటదారులుగా దక్కించుకున్నారని ఆయన అన్నారు.

## కేశినేని చిన్నిని కలిసిన నందిగామ నేతలు

**ప్రజాశక్తి- నందిగామ :** టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి కూటమి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)ని మర్యాదపూర్వకంగా నందిగామ పరిసర ప్రాంత నాయకులు కలిశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త నర్వనేని మురళి, టిడిపి సీనియర్ నాయకులు చెన్నుపాటి సాంబశివరావు (శివయ్య), దాములూరి మధు, టిఎన్ఎస్ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఈవూరి వినోద్ , కొంగర బ్రహ్మయ్య ,కొత్త శ్రీరామ్మూర్తి , వడ్లమూడి నరేంద్ర, పలు గ్రామాల నుండు సీనియర్ నాయకులు యువత 100కి పైగా పాల్గొన్నారు.

## జాతీయ ఉత్పత్తి పంపిణీ పథకం కార్యాలయం ప్రారంభం

**ప్రజాశక్తి - వీరులపాడు :** జాతీయ ఉత్పత్తి పంపిణీ పథకం నిర్వహణదారుల సంక్షేమ సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యాలయం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జుజ్జూరు గ్రామానికి చెందిన 30 సంవత్సరాల నుంచి రేషన్‌షాప్ నిర్వహిస్తున్న దేవరకొండ శ్రీనివాసరావును జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దివి లీలామాధవరావు తీర్మానం ప్రవేశపెట్టగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# అవనిగడ్డ సీటుపై రగడ

- మండలి బుద్ధప్రసాద్‌కు కేటాయించాలని టిడిపి నాయకుల డిమాండ్
- పొత్తు ధర్మాన్ని విస్మరించడం తగదు : జనసేన

**ప్రజాశక్తి-అవనిగడ్డ:** టిడిపి అధిష్టానం పై అవనిగడ్డ నియోజకవర్గం తెలుగు తమ్ముళ్లు తిరుగుబాటు బావుట ఎగురవేశారు సోమవారం నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు కార్యకర్తలు అవనిగడ్డ పార్టీ కార్యాలయం వద్ద అత్యవసరంగా సమావేశం నిర్వహించారు. అవనిగడ్డ అసెంబ్లీ సీటు కు ఉమ్మడి అభ్యర్థిగా మండలి బుద్ధ ప్రసాద్ పేరును ప్రకటించాలని ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. అధిష్టానం ఈ విషయంపపూనారా ఆలోచించకపోతే ఇండిపెండెంట్గా నైనా పోటీకి నిలబెడతామంటూ హెచ్చరించారు. పొత్తులో భాగంగా అవనిగడ్డ సీటును జనసేనకు కేటాయించినట్లు చెబుతున్నప్పటికీ ఇప్పటివరకు అధికారికంగా ప్రకటించకపోవడంతో పాటు మూడు దపాలుగా టిడిపి విడుదల చేసిన అసెంబ్లీ అభ్యర్థుల జాబితాలో బుద్ధ ప్రసాద్ పేరు లేకపోవడంతో ఆ పార్టీ శ్రేణుల్లో నిస్తేజం ఆవరించి ఉంది. ఆఖరి క్షణంలోనైనా తమ నాయకుడికి సీటు దక్కుతుందని ఆశతో ఉన్న పార్టీ కార్యకర్తలకు అభిమానులకు రోజురోజుకు మానసిక ఒత్తిడి పెరిగిపోవడంతో తట్టుకోలేక చివరకు సోమవారం అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి అవనిగడ్డ అసెంబ్లీ సీటును తమ నాయకుడు బుద్ధ ప్రసాద్ కేటాయించాలని, లేని పక్షంలో మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తామంటూ హెచ్చరించారు. ఇందులో భాగంగా తెలుగు రైతు విభాగం జిల్లా నాయకుడు బావిరెడ్డి వెంకటేశ్వరరావు తన పదవికి రాజీనామా సమర్పించగా తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి రావి చిట్టిబాబు కూడా రాజీనామా సమర్పిం చారు. ఈ పరిస్థితి ఎక్కడికి దారితీస్తుందోనని పార్టీ వర్గాలు చర్చించుకుంటూ ఉండగా దీనిపై బుద్ధ ప్రసాద్ మాత్రం ఎటువంటి వ్యాఖ్య చేయడం లేదు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాలకు చెందిన మండల పార్టీ అధ్యక్షుల అధ్యక్షులు యా సం చిట్టిబాబు, బండే శ్రీనివాసరావు, నడకుదుటి జనార్ధన్, రావు మోర్ల రాంబాబు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రాం, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు కర్ర సుధాకర్, జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, మాజీ జడ్పిటిసి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మోపిదేవి జడ్పిటిసి మేడబలి మల్లికార్జునరావు, తెలుగు మహిళా నాయకులు జిల్లా అధ్యక్షురాలు తలసీల స్వర్ణలత, జిల్లా కార్యదర్శి చల్లపల్లి సర్పంచ్ పైడి పాముల కష్ణకుమారి, నియోజకవర్గ అధ్యక్షురాలు బండే కనకదుర్గతో పాటు నియోజకవర్గ నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని బుద్ధ ప్రసాద్కు అవనిగడ్డ సీటు కేటాయించాలని డిమాండ్ చేశారు..



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

**పొత్తు ధర్మాన్ని విస్మరించడం తగదు : జనసేన**

టిడిపి జనసేన బిజెపి కూటమి పొత్తులో భాగంగా అవనిగడ్డ సీటును జనసేనకు కేటాయించగా టిడిపి నాయకులు పొత్తు ధర్మాన్ని విస్మరించి తమకే సీటు కేటాయించాలని డిమాండ్ చేయడం పొత్తు ధర్మాన్ని విస్మరించడమేనని జనసేన పార్టీ నాయకులు మండిపడుతున్నారు. సోమవారం నియోజకవర్గ స్థాయిలో టిడిపి నాయకులు సమావేశం ఏర్పాటు చేసి బుద్ధ ప్రసాద్కు సీటు కేటాయించాలని డిమాండ్ చేయడం సరైనది కాదని, ఆ పార్టీ సీనియర్ నాయకులు చిన్నగిరి సత్యనారాయణ సూచించారు. పొత్తులో భాగంగా అవనిగడ్డ సీటును జనసేనకు కేటాయించారని ఈ విధంగా టిడిపి వారు పొత్తు ఐక్యతను విచ్ఛిన్నం చేసే విధంగా ప్రవర్తించడం అంతిమంగా వైసిపికి సహకరించడమేనన్నారు. అందువల్ల విజ్ఞతతో ఆలోచించి పొత్తు ధర్మాన్ని పాటించాల,ని జనసేన అభ్యర్థికి మద్దతు తెలిపి అవనిగడ్డ నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థి గెలుపుకు కషి చేయాలని సత్యనారాయణ కోరారు.

## యువకుడిపై దాడి

**ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డలో ఓ యువకుడిపై కత్తులు రాడ్లతో దాడి చేసిన సంఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. అవనిగడ్డ రెండో వార్డుకు చెందిన ఆకుల శ్రీనివాస్ అనే యువకుడిపై ముగ్గురు యువకులు ఘర్షణకు దిగి కత్తులు ఇనుపరాట్లతో దాడికి పాల్పడ్డారు. పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలు హుటాహుటిన బాధితున్ని అవనిగడ్డ ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ జి రమేష్ బాబు హుటాహుటిన సంఘటనా వైద్యశాలకు చేరుకొని బాధితున్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు.



నివాళులర్పిస్తున్న సిపిఎం నేతలు

## సిపిఎం సీనియర్ సభ్యులు ధర్మయ్య మృతి

- పలువురు నివాళి

**ప్రజాశక్తి - విస్సన్నపేట :** సిపిఎం సీనియర్ సభ్యులు భూబత్తుల ధర్మయ్య (80) సోమవారం వృద్ధాప్యం కారణంగా విస్సన్నపేట మండలం చంద్రుపట్ల గ్రామంలోని తన స్వగృహంలో మృతి చెందారు. సిపిఎం విస్సన్నపేట మండల కార్యదర్శి నాగరాజు, నాయకులు మేకల జ్ఞానరత్నం తదితరులు ఆయన భౌతికకా యంపై పూల దండ చేసి నివాళులర్పించారు. విస్సన్నపేట మాజీ జడ్పిటిసి సభ్యులు మద్దిరెడ్డి సూర్యనారాయణ రెడ్డి, చంద్రుపట్ల సర్పంచి భూబత్తుల బాలకొండయ్య, వైసిపి నాయకులు చిరంజీవి, ఆంజనేయులు తదితరులు ఆయనకు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ధర్మయ్య మృతి పట్ల సిపిఎం సీనియర్ నాయకులు, ఎంబి విజ్ఞాన కేంద్రం బాధ్యులు బిఆర్. తులసీరావు సంతాపం తెలిపారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ధర్మయ్య విస్సన్నపేట మండలంలో సిపిఎం విస్తరణకు ఎంతో కృషి చేశారని తులసీరావు కొనియాడారు. సిపిఎం కార్యాలయానికి స్థలం ఇవ్వడానికి కూడా ముందుకు వచ్చారని గుర్తుచేశారు.

## అనసూయకు నారీశక్తి అవార్డు

**ప్రజాశక్తి, గుడ్లవల్లేరు :** ఇంటర్నేషనల్ ఫౌండేషన్ అయిన వల్లూరి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే సెలబ్రేషన్స్‌లో భాగంగా తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి ఆడిటోరియల్ ఈనెల 24వ తేదీ ఆదివారం జరిగిన నారి శక్తి, రాష్ట్ర స్థాయిలో గోల్డ్ నంది అవార్డును హై 5యూత్ ఫౌండేషన్ అధ్యక్షురాలు కొల్లిపర అనసూయ అందుకున్నారు. ఈ సందర్భంగా అనసూయ మాట్లాడు తూ వాసవి క్లబ్ గుడ్లవల్లేరు మండలం మాజీ అధ్యక్షురాలుగా, హై 5యూత్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షురాలు పనిచేస్తూ తాను అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు, గత సంవత్సర కాలంల పాటు ఎంతో మంది బాటసారులకు, గుడ్లవల్లేరు సెంటర్ లోని ప్రజలకు చలివేంద్రం ఏర్పాటు చేసి మినరల్ వాటర్ ను నిత్యం అందిస్తూనే ఉన్నామని ఆమె తెలిపారు. హై 5యూత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ గోత్రు నాగబాబు పాల్గొన్నారు.

## చండీహోమం

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** మండలంలోని వేమవరం గ్రామంలో వేచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద పౌర్ణమి సందర్భంగా చండీ హెూమం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి చైర్మన్ శేషం వీర వెంకట కష్ణమూర్తి దంపతులు, పాలక మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఎఐటియుసి జిల్లా మహాసభలు వాయిదా

**ప్రజాశక్తి - గుడివాడ :** ఈ నెల 27,28వ తేదీలలో గుడివాడలో నిర్వహించవలసిన కృష్ణాజిల్లా ఏఐటియుసి 12వ మహాసభలను వాయిదా వేసినట్లు ఏఐటియుసి జిల్లా కన్వీనర్ టి.తాతయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గుడివాడ నియోజకవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబుతో కలసి ఆయన ఒక ప్రకటన చేస్తూ ఎన్నికల కోడ్ కారణంగా వాయిదా వేసినట్లు తెలిపారు. తిరిగి ఈ సభలకు జూలై 27,28 తేదీలలో గుడివాడలో నిర్వహించాలని కష్ణాజిల్లా ఆహ్వాన సంఘం సభ్యులు సత్యనారాయణ అలోచన మేరకు మార్చామన్నారు.

## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : యార్లగడ్డ

**ప్రజాశక్తి-గన్నవరం :** ప్రజలతో మమేకం కావడానికి గ్రామ నాయకత్వం సంసిద్ధం కావాలని టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. సోమవారం ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, ఆధ్వర్యంలో గన్నవరం లోని రోటరీ క్లబ్ నందు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గన్నవరం నియోజకవర్గ నలువైపుల నుండి మూడు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ...రాబోయే రోజుల్లో ప్రతి ఒక్క కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేసి ప్రజలతో మమేకం కావాలని కోరారు. ప్రతి ఒక్క కార్యకర్త ఎన్నికల కురుక్షేత్రంలో తమ భాధ్యత నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు అంజిబాబు, దొంతు చిన్న, పొట్లూరి బసవరావు, జాస్తి వెంకటేశ్వరరావు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఒకే కాన్పులో మూడు లేగ దూడల జననం

**ప్రజాశక్తి-గన్నవరం :** మండలంలోని అల్లాపురం పశువుల ఆస్పత్రిలో సోమవారం ఒంగోలు జాతికి చెందిన ఆవు ఒకే కాన్పులో మూడు లేగదూడలకు జన్మనిచ్చింది. సాధారణంగా ఆవులు ఒక కాన్పులో ఒకటి దూడకు జన్మయిస్తుంది. అయితే ఒక్కోసారి రెండు దూడలకు జన్మనివ్వడం అరుదుగా జరుగుతుంది. కానీ ఒకే కాన్పులో మూడు లేగ దూడలను కనడం రికార్డు గా పశు సంవర్ధక సహాయక సంచాలకులు డాక్టర్ కే. రాధాకష్ణమూర్తి తెలిపారు. ఒకే కాన్పులో మూడు దూడలు పుట్టడం అత్యంత అరుదుగా జరుగుతుంటాయని చెప్పారు.




## ఎన్నికల యాప్‌లపై అవగాహన

**ప్రజాశక్తి-చల్లపల్లి :** ఎన్నికలకు సంబ ంధించిన యాప్‌లపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ దేవరపల్లి సురేష్ బాబు అన్నారు. మండల పరిధిలోని కొత్త మాజేరులో భారత ఎన్నికల సంఘం రూపొందించిన యాప్‌లపై యువతకు అసోసియేన్ ఆధ్వర్యంలోసోమవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సురేష్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సక్రమంగా సద్వినియోగం చేసుకోవడానికి భారత ఎన్నికల సంఘం రూపొందించిన సి విజిల్, సాక్షం, ఓటర్ హెల్ప్ లైన్, కేవైసీ తదితర విలువైన యాప్‌లపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఓటు వజ్రాయుధం లాంటిదని ,ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే బాధ్యత కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో యాప్ లకు సంబంధించి కరపత్రాలు అందజేశారు. నేతలు మేడేపల్లి సుబ్బారావు, మద్దాల వెంకటేశ్వరరావు, మద్దాల పవన్, మండే ఆనంద్, గుంటూరు ప్రశాంత్ పాల్గొన్నారు.



## టిడిపిలో చేరిక

**ప్రజాశక్తి-పెదపారుపూడి :** రాష్ట్రం బాగుపడాలంటే తెలుగుదేశం పార్టీతో మాత్రమే సాధ్యమని పామర్రు టీడీపీ అభ్యర్థి వర్ల కుమార్ రాజా అన్నారు. సోమవారం పెదపారుపూడి మండలం చిన్నపారుపూడి గ్రామంలో వైసీపీ 50 కుటుంబాలు టీడీపీలో చేరాయి. అందరికీ టీడీపీ కండువా వేసి వర్ల కుమార్ రాజా పార్టీలోకి ఆహ్వానించారు. మండల పార్టీ అధ్యక్షులు చలసాని రమేష్, మండల కార్యదర్శి ముసిముక్కు రాంబాబు, రాష్ట్ర నాయకులు చింతపల్లి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ బిసి సెల్ నాయకులు వెంకటనారాయణ పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వరుని సన్నిధిలో బొబ్బా గోవర్ధన్

**ప్రజాశక్తి-మోపిదేవి :** మోపిదేవిలో భక్తుల చేత విశేష పూజలు అందుకుంటున్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని ప్రముఖ పారిశ్రామికవేత్త బొబ్బా గోవర్ధన్ సోమవారం దర్శించుకున్నారు.దేవస్థానానికి కుటుంబ సమేతంగా వచ్చిన గోవర్ధన్ ఆలయ ఆవరణలో గల నాగపుట్టలో పాలు పోసి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామిని దర్శించుకుని, పూజలు నిర్వహించారు. జనసేన పార్టీ తరపున అవనిగడ్డ సీటు ఆశిస్తున్న గోవర్ధన్ మోపిదేవి ప్రధాన సెంటర్లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పొత్తులో భాగంగా జనసేన పార్టీ తరపున అవనిగడ్డ సీటు కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.



పురుషోత్తం మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం రాష్ట్ర నేత సిహెచ్.బాబూరావు, అంతర్‌చిత్రంలో పురుషోత్తం పాతచిత్రం

## సిపిఎం సభ్యులు పురుషోత్తంకు నివాళి

**ప్రజాశక్తి - విజయవాడ :** సిపిఎం సభ్యులు మల్లపు పురుషోత్తంకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు సోమవారం నివాళులర్పించారు. మధురానగర్ వి.వి.నరసరాజు రోడ్డులో నివసిస్తున్న పురుషోత్తం పార్టీ సభ్యులుగా 18 సంవత్సరాల నుండి కొనసాగుతున్నారు. ఆదివారం రాత్రి ఆయన మృతిచెందడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పోరాటంలో ఇళ్ల సాధన కమిటీ సభ్యులుగా ఉన్నారు. ప్రజల పక్షాన జరిగిన పలు ధర్నాల్లో ఆయన పాల్గొన్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. పార్టీ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణరావు, వై.కృష్ణయ్య, బి.చిన్న కిరణ్, టి.రామకృష్ణ, వి.రామారావు తదితరులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

## దుర్గమ్మ గిరి ప్రదక్షిణ

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గగుడి ఆధ్వర్యంలో సోమవారం పౌర్ణమి సందర్భంగా వేదపండితులు, ఆలయ వైదిక సిబ్బందిచే గిరిప్రదక్షిణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్ కె.వి.ఎస్.కోటేశ్వరరావు, సహాయ కార్యనిర్వాహణాధికారి, ఆలయ అధికారులు, సిబ్బంది, యాత్రికులు విశేషంగా పాల్గొన్నారు. గిరిప్రదక్షిణ కార్యక్రమం శ్రీ కామధేను అమ్మవారి ఆలయం, కుమ్మరిపాలెం సెంటర్, నాలుగు స్తంబాల సెంటర్, సితార, కబేలా, పాల ఫ్యాక్టరీ, చిట్టి నగర్, కొత్తపేట, నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి, ఘాట్ రోడ్ మీదుగా డప్పులు, బేతాల నత్యములు తదితర సాంస్కృతిక కార్యక్రమాల నడుమ తిరిగి ఆలయానికి చేరుకున్నారు.

## బాలికకు 'దీవెన' సహాయం



సాయం చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** లక్షల మందిలో ఒకరికి వచ్చే అరుదైన వ్యాధితో బాధపడుతున్న 13 ఏళ్ల బాలిక నామాల అక్షిత 10 సంవత్సరాల నుంచి మంచం మీదనే ఉంది. తండ్రి నామాల కాశీ వికలాంగుడు. బాలిక తమ్ముడు కూడా దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్నాడు. సహాయం కొరకు దీవెన ఫౌండేషన్ వారిని ఆశ్రయించారు. దీవెన ఫౌండేషన్ విజయవాడ సిటీ పోలీసు వారి తరపున సోమవారం బాధిత కుటుంబ సభ్యులు నివాసానికి వెళ్లి రూ.10 వేలు ఆర్థిక సహాయం గ్రూప్ సభ్యులు ట్రాఫిక్ కానిస్టేబుల్ నాగేంద్రబాబు, సింగినగర్ కానిస్టేబుల్ చందు, ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యులు, హెడ్ కానిస్టేబుల్ నాగరాజు వారి ఇంటికి వెళ్లి సహాయం అంద జేశారు. ఫౌండేషన్ సభ్యులకు బాలిక తండ్రి కృతజ్ఞతల తెలిపారు.

## కాపులకు పెద్దపీట వేసిన జగన్ : వైసిపి

**ప్రజాశక్తి - భవానీపురం :** రాష్ట్రంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైసిపి తరపున కాపులకు ఐదు పార్లమెంట్, 29 అసెంబ్లీ సీట్లు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నట్లు వైసిపి నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు ఇవ్వని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కాపులను అగ్రభాగంలో నిలిపి చట్ట సభల్లో అధిక శాతం ప్రాధాన్యత కల్పించారని, వాటన్నిటినీ గెలిపించి జగన్ మోహన్ రెడ్డికి బహుమతిగా ఇస్తామని తెలిపారు. ఐదేళ్లలో కాపులకు డిబిటి, నాన్ డిబిటి ద్వారా షుమారు రూ.39.318 కోట్ల రుణాలు ఇచ్చి అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు.

# తిరుపతమ్మ చిన్న తిరునాళ్ల ప్రారంభం

**ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు :** తిరుపతమ్మ అమ్మవారి చిన్న తిరునాళ్ళ ఉత్సవాలు వైభవంగా సోమవారం ప్రారంభమయ్యాయి. ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి కావడంతో ఉదయం 6.03 నిమిషాలకు అఖండ జ్యోతి స్థాపన చేసి, ఉత్సవాలను ఆలయ కార్యనిర్వహణాధికారి, ఉప కలెక్టర్ కె.రమేష్ నాయుడు లాంఛనంగా ప్రారంభించారు. తొలుత ఆలయ వేద పండితులు, అర్చకుల వేదమంత్రోచ్ఛరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పౌర్ణమి కావడంతో ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన మహిళా యాత్రికులు తెల్లవారుజామునే మున్నేటిలో స్నానమాచరించి పాల పొంగళ్ళు నిర్వహించి అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. మున్నేరులో నీరు లేనందున యాత్రికులు అధికంగా జల్లు స్నానాలు చేశారు. ఎండ వేడిమి కారణంగా యాత్రికులు మున్నేటిలో గుడారాలు వేసుకుని, కొందరు మామిడి తోటల్లో సేద తీరారు. భక్తులకు ఇక్కట్లు పడకుండా అధికారులు సకాల ఏర్పాట్లను చేశారు. సర్పంచ్ పద్మ కుమారి, పంచాయతీ కార్యదర్శి శ్యామ్ అధ్వర్యంలో శానిటేషన్ పనులు ముమ్మరంగా నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఇందిరా పర్యవేక్షణలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. తహశీల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఆలయం వద్ద శిబిరం ఏర్పాటు చేసి యాత్రికులకు పలు సేవలందిస్తున్నారు. ఆలయ అధికారులు యాత్రికులకు తాగునీరు, వంటి సౌకర్యాలను అందించారు. ఆర్టీసీ విజయవాడ, గన్నవరం, జగ్గయ్యపేట, తెలంగాణ రాష్ట్రం ఖమ్మం, మధిర డిపోల నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు. ముందస్తు జాగ్రత్తగా 108 అంబులెన్స్, ఫైరింజన్లు ఆలయం వద్దనే ఉంటున్నాయి. తిరునాళ్ళలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా డిసిపి పర్యవేక్షణలో ఎసిపి ఆధ్వర్యంలో సిఐ, ఎస్ఐ ఆలయం వద్ద పోలీసు అవుట్ పోస్ట్ ఏర్పాటు చేసి బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఆలయ ఇంజినీరింగ్ సిబ్బంది ఆధ్వర్యంలో వివిధ రకాల వినోద భరితమైన కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఉత్సవాల్లో 28న జరుగనున్న ప్రధాన ఘట్టమైన అనిగండలపాడు గ్రామం నుండి వచ్చే శ్రీ తిరుపతమ్మ అమ్మవారి పుట్టింటి పసుపు కుంకుమ సమర్పణ బండ్లు కార్యక్రమాలపై పోలీస్ అధికారులు, రెవెన్యూ,ఆలయ అధికారులు ఆధ్వర్యంలో సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ ప్రజలు, పెద్దలంతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాజకీయాలకు అతీతంగా ఎన్నికల కోడ్ నేపథ్యంలో ప్రభ బండ్లకు ఎటువంటి పార్టీ జెండాలు, పాటలు పెట్టకుండా అధికారులకు సహకరించాలని కోరారు.



తిరునాళ్ల ప్రారంభిస్తున్న దృశ్యం

# వ్యాపారులకు అండగా ఉంటా : ఆసిఫ్

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** ఎవరికి ఏ సమస్య వచ్చినా చిత్తశుద్ధితో పరిష్కారానికి కృషి చేస్తానని వైసిపి పశ్చిమ అభ్యర్థి షేక్ ఆసిఫ్ అన్నారు. ఆయన సోమవారం వన్‌టౌన్ 37వ డివిజన్ పరిధిలోని కాళేశ్వరరావు మార్కెట్ వస్త్రలత వద్ద స్థానిక కార్పొరేటర్ మండేపూడి చటర్జీ, పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వస్త్ర వ్యాపారులను కలిసి తనకు మద్దతివ్వాలని కోరారు. ది క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు వోలేటి జగన్మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి కొత్త అనిల్‌కుమార్, కార్యవర్గ సభ్యులు జీకేఆర్ నాగభూషణరావు, మద్ది సుబ్బారావు తదితరులతో ప్రత్యేకంగా సమావేశమై వ్యాపారుల సమస్యలు తెలుసుకున్నారు. రెండు నెలలుగా గడపగడపకూ వెళ్లి ప్రజలను కలిశామని, ప్రతి ఒక్కరూ సీఎం వైఎస్ జగన్ సంక్షేమ పాలన పట్ల సంతోషంగా ఉన్నట్లు చెప్పారని వివరించారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి పాలన సాగిస్తున్న సిఎం వైఎస్ జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. నిరంతరం అందరికీ అందుబాటులో ఉండే తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జైన్ కార్పొరేషన్ చైర్మన్ మనోజ్ కొఠారి, విశ్వబ్రామణ కార్పోరేషన్ మాజీ చైర్మన్ తోలేటి శ్రీకాంత్, స్థానిక కార్పొరేటర్ మండేపూడి చటర్జీ, డివిజన్ అధ్యక్షుడు గ్రంధి బుజ్జి, వైసీపీ శ్రేణులు, నాయకులు పాల్గొన్నారు.



వ్యాపారులను కలిసిన ఆసిఫ్

## ఎన్నికలపై అవగాహన

**ప్రజాశక్తి, వన్‌టౌన్ :** త్వరలో జరగబోయే అసెంబ్లీ మరియు పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా, ప్రజలకు ఎన్నికల నియామవళిపై అవగాహన కల్పించడం కోసం జక్కంపూడి గ్రామంలో కొత్తపేట పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ టి.గణేష్ సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు గల సందేహాలను నివత్తి చేశారు. ప్రజలు ఎటువంటి భయాందోళనకు గురికావద్దని తెలిపారు.



## పూర్వ విద్యార్థుల సేవలు అభినందనీయం

**ప్రజాశక్తి, వన్ టౌన్ :** కళాశాల పూర్వ విద్యార్థులు అందిస్తున్న సేవలు అభినందనీయమని కాకరపర్తి భావనారాయణ కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు తొమ్మండ్రు శేషయ్య, తూనికుంట్ల శ్రీనివాసు అన్నారు. కళాశాల పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలోని విఫ్రిన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపకారవేతనాలను సోమవారం కమిటీ ప్రముఖులు, హిందూహైస్కూల్స్ కమిటీ కోశాధికారి గోళ్ల బాబా విజయకుమార్ తదితరుల చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా తొమ్మండ్రు శేషయ్య, తూనికుంట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ తమ పూర్వ విద్యార్థులు విఫ్రిన్ ఫౌండేషన్ పేరుతో సంస్థను ఏర్పాటు చేసి గడిచిన ఎనిమిది సంవత్సరాలుగా సమాజానికి సేవలందించటం ఆనందంగా ఉందన్నారు. ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ రంగంలోని విద్యార్థులతో కలిసి ఈ సంస్థను ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థులను అభినందించారు. కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు నిర్వహించగా సంస్థ ప్రతినిధులు పృథ్వి, వైస్ ప్రిన్సిపాల్స్ పీఎల్ రమేష్, ఎం.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


# సిపిఎం నేత గుంటూరు బాపనయ్యకు నివాళులు

**ప్రజాశక్తి - విజయవాడ :** సిపిఎం 17వ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రాణీగారితోట గుంటూరు బాపనయ్య భవన్‌లో సిపిఎం నాయకులు గుంటూరు బాపనయ్య 46వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. సిపిఎం తూర్పు నగర కార్యదర్శి పి.కృష్ణ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. గుంటూరు బాపనయ్య సామన్య దళిత కుటుంబంలో జన్మించి ప్రజానాయకునిగా ఎదిగిన తీరు ప్రజలందరికీ ఆదర్శప్రాయమన్నారు. కృష్ణా జిల్లా మోపిదేవి మండలంలో జన్మించిన బాపనయ్య వివక్షకు గురవ్వగా దానిని ఎదిరించి న్యాయం చేసిన కమ్యూనిస్టు పార్టీలో చేరి సాధారణ సభ్యుని స్థాయి నుండి రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యునిగా ఎదిగారన్నారు. ఆఖరి క్షణం వరకు ఒకటే పార్టీలో ఉన్నారని ఈ రోజు పూటకో పార్టీ మార్చే రాజకీయ నాయకులను చూస్తున్నామన్నారు. ఆయన ఆశయ సాధనకు కషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర నాయకులు తమ్మిన చంద్రశేఖర్, శాఖ కార్యదర్శులు కందుకూరి వెంకటేశ్వర్లు, యర్నింటి కృష్ణ, స్థానిక సభ్యులు అప్పలనాయుడు, ఈశ్వర్ రెడ్డి, గురవయ్య, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

**విజయవాడ అర్బన్ :** పేద ప్రజల అభ్యున్నతికోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తి కామ్రేడ్ గుంటూరు బాపనయ్య అని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు పి.కృష్ణ అన్నారు. పటమటలంక సిపిఎం శాఖ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో గుంటూరు బాపనయ్య 46వ వర్ధంతి సభ సోమవారం ఉదయం జరిగింది. ఈ సందర్భంగా బాపనయ్య చిత్రపటానికి, పార్టీ జిల్లా నాయకులు పి.కృష్ణ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన జీవితాంతం కష్ట జీవుల సంక్షేమం కోసం కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమానికి పటమటలంక పార్టీ శాఖా కార్యదర్శి డి.రవీంధ్ర అధ్యక్షత వహించగా సిపిఎం పార్టీ నగర నాయకులు వి.గురుమూర్తి, స్థానిక నాయకులు కన్నా బాబ్జి, లక్ష్మీనారాయణ, కె.నాంచారయ్య, ఎల్.రాజు, సిఐటియు నగర అధ్యక్షులు వి.బి.రాజు, సభ్యులు వై.ఏడుకొండలు, వై.యల్లారావు తదితరులు పాల్గొన్నారు.



విజయవాడ (రాణిగారి తోటలో) నివాళులర్పిస్తున్న దృశ్యం




పటమటలంకలో నివాళులర్పిస్తున్న సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు

## ఐసిఐసిఐ ఫ్రుడెన్షియల్ నూతన పెన్షన్ ప్లాన్ ప్రారంభం

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** ఐసిఐసిఐ ప్రు లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ద్వారా పెన్షన్ ప్లాన్‌ను ప్రారంభించిందని, దీని ద్వారా పెన్షన్ పొందాలనుకునే వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సంస్థ రీజనల్ హెడ్ ఎం.ఎస్.రాజు తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఇప్పటికే వడ్డీ రేట్లు తగ్గాయని, మరికొంత నెలల్లో వడ్డీ రేట్లు తగ్గనున్నాయని దీనితో ఎక్కువ మంది పెన్షన్ ఫ్లాన్ కోసం పథకాలను ఎదుకుతున్నారని అటువంటి వారికి ఐసిఐసిఐ ప్రు పెన్షన్ ఫ్లాన్ ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఇది క్రమబద్ధమైన పెట్టుబడులు చేయడం ద్వారా రిటైర్‌మెంట్ ఫండ్ నిర్మించడంలో వినియోగదారులకు సహాయకారిగా ఉంటుందని తెలిపారు.

## రామాలయంలో ప్రత్యేక పూజలు

**ప్రజాశక్తి - కంచికచర్ల :** కంచికచర్లలో నూతనంగా పూర్తి రాతి కట్టడంతో నిర్మించిన సీతా రామాంజనేయ దేవస్థానంలో విగ్రహ ప్రతిష్టామహోత్సవం సందర్భంగా సోమవారం రెండోరోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయంలో వేదమంత్రోచ్చారణల మధ్య విశ్వక్సేన పూజ, ఉక్తహోమాలు జరిగాయి. ఆగమప్రవర శ్రీమాన్ బందావనం ప్రసాదాచార్యుల ఆధ్వర్యంలో, శ్రీమాన్ ఆగమప్రవర, భాష్యం వెంకటరామ శేషభట్టర్ (తారంబాబు) నేతత్వంలో ఋత్విక్ వరేణ్యు, వేదమంత్రోచ్చారణలతో నిర్వహించారు.

# కులపీడనకు వ్యతిరేకంగా పోరాడిన గుంటూరు బాపనయ్య

## • 46 వర్థంతి సభల్లో వక్తలు



గన్నవరంలో...

**ప్రజాశక్తి-చల్లపల్లి :** గుంటూరు బాపనయ్య 46వ వర్ధంతిని స్థానిక శ్రామిక గుంటూరు బాపనయ్య భవనంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు మాట్లాడుతూ విద్యార్థి దశలో కుల వివక్షతను ఎదుర్కొన్న బాపనయ్య మాకినేని బసవ పున్నయ్య స్ఫూర్తితో కమ్యూనిస్టు పార్టీ వైపు మొగ్గు చూపారన్నారు. నిరుపేద కుటుంబంలో పుట్టిన ఆయన జీవిత కాలమంతా పీడిత ప్రజా ఉద్ధరణకు విప్లవ సాధనకు అంకితం చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. చల్లపల్లి జమిందార్‌కు వ్యతిరేకంగా మంగళాపురం లో ముదిరాజులకు బంజర భూమి పోరాటానికి చంద్ర రాజేశ్వరరావు, చల్లపల్లి నారాయ ణరావుతో కలిసి నాయకత్వం వహించారని వివరించారు. నిరుపేద వ్యవసాయ కుటుంబంలో బాపనయ్య మూడుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎమ్మెల్సీగా పనిచేసిన ఆయన జీవితాంతం నిరుపేదగానే సాగిందన్నారు. కుల పీడనకు వ్యతిరేకంగా సామాజిక న్యాయానికి ఎర్రజెండాను అండగా చేసుకొని దళిత వాడల అంతలోనూ ఎర్రజెండా ఎగురవేసేందుకు ఎనలేని కషిచేసిన అమరజీవి బాపనయ్యని ఆయన సేవలను కొనియాడారు. తొలుతగా ఆయన చిత్రపటానికి మండల కమిటీ సభ్యులు గోళ్ళ సాంబశివరావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్ర మంలో సీనియర్ నాయకులు వాకా రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

**వల్లభనేని కృష్ణమూర్తికి నివాళులు :** కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు విశ్రాంత వైద్యులు వల్లభనేని కృష్ణమూర్తి మృతి పట్ల సిపిఎం మండల మండల పార్టీ సభ్యులు సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. ఆయన చేసిన సేవలను నెత్తికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా, మండల కమిటీ సభ్యులు గోళ్ళ సాంబశివరావు, కలపాల దావీదు, బళ్ళా వెంకటేశ్వరరావు రేపు నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** వ్యవసాయ కార్మిక సంఘం కంకిపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో గుంటూరు బాపనయ్య 46వ వర్ధంతి స్థానిక బస్టాండ్ వెనుక గల మండేపూడి నాగభూషణ రెడ్డి భవన్లో మంచాల చిట్టిబాబు అధ్యక్షతన జరిగింది. ముందుగా సిపిఎం సీనియర్ నాయకులు వేమూరి నాగేశ్వరరావు గుంటూరు బాపనయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కంకిపాడు మండల కార్యదర్శి తాడంకి నరేష్, వ్యవసాయ సంఘం మండల కార్యదర్శి జాన్ మోజేష్, మండల ఉపాధ్యక్షులు జోజి, మహిళా సంఘం నాయకురాలు దివ్య, నీతూ ప్రవల్లిక, ఎస్ఎఫ్ఐ నాయకులు సుఖేష్, సిఐటియు నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** జీవితమంతా నిజమైన కమ్యూనిస్టుగా ఉండడం గొప్ప అదష్టంగా భావించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. రఘు పేర్కొన్నారు. సోమవారం గన్నవరం సిపిఎం కార్యాలయంలో గుంటూరు బాపనయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. తొలుత పార్టీ నాయకులు బాపనయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. తన జీవితమంతా పీడిత ప్రజల అభ్యున్నత కోసమే పనిచేసిన గొప్ప వ్యక్తి బాపనయ్య అని కొనియాడారు. నేటితరం నాయకులు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ముజఫర్ అహ్మద్, మల్లంపల్లి ఆంజనేయులు, గుండి మెడ ఉదయ భాస్కరరావు, కళ్ళం రాంబాబు, పఠాన్ సర్దార్, ఆటపల్లి సాంబయ్య, సూరగాని సాంబశివరావు మరియదాసు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** బంటుమిల్లిలోని గుండా బత్తుల ఆంజనేయులు స్మారక భవనంలో సిపిఎం బంటుమిల్లి మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు అధ్యక్షతన గుంటూరు బాపనయ్య చిత్రపటానికి సిపిఎం మండల కమిటీ సభ్యులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పూలమాల వేసి నివాళు లర్పించారు.

సిపిఎం బంటుమిల్లి మండల కమిటీ సభ్యులు గౌరిశెట్టి నాగేశ్వరరావు, సిపిఎం మండల కమిటీ సభ్యులు వంగలరాజు, పొదిలి వెంకన్న, లంకదాసు అజయ్ ఘోష్, ఎంట్రపాటి రాంబాబు నాగిశెట్టి చంద్రశేఖర్, బొడ్డు నాగరాజు పాల్గొన్నారు **ప్రజాశక్తి - గుడివాడ :** గుడివాడ సుందరయ్య భవన్లో గుంటూరు బాపనయ్య చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు ఏసుపోగు యెషయ్య పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆర్‌సిపి రెడ్డి, సీనియర్ నాయకులు నీలం మురళీ కష్ణారెడ్డి, పట్టణ కమిటీ సభ్యులు సిహెచ్ నాగమల్లేశ్వరరావు, జి గోపాల్, అవిర్నేని వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు, ఎలీషా రావు, టీ ప్రకాష్, మోహన్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు :** మండలంలోని వల్లూరుపాలెం గ్రామంలో గ్రామ సిపిఎం శాఖ ఆధ్వర్యంలో బాపనయ్య చిత్రపటానికి కాసింబాబు పూలమాలవేసి నివాళు లర్పించారు. శాఖ కార్యదర్శి ఏమినేని లెనిన్ బాబు, వంద్రు నాగేశ్వరరావు, సింహాద్రి రాంబాబు, జుజ్జువరపు యోసేపు, అంబటి శ్రీనివాస్ రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సేలం ప్రకాష్ రావు, రాజు పాల్గొన్నారు.



బంటుమిల్లిలో...



చల్లపల్లిలో...



కంకిపాడులో...



తోట్లవల్లూరులో..



గుడివాడలో...


## మెట్ట ప్రాంత రైతులను ఇబ్బంది పెట్టడం తగదు : వైసిపి

**ప్రజాశక్తి-గన్నవరం :** మెట్ట ప్రాంతంలో పొలాలకు పోలవరం నీటిని మళ్లించేందుకు మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఏర్పాటుచేసిన మోటార్లను తొలగించాలని తెలుగుదేశం నాయకులు ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయడం సరికాదని, రైతుల పొట్టలు కొట్టే కార్యక్రమాలు చేయవద్దని వైసీపీ నాయకులు కోరారు. సోమవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తోట వెంకయ్య మాట్లాడుతూ.. వల్లభనేని అరుణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మెట్ట ప్రాంతాల్లో పోలవరం కాలువకు విద్యుత్ మోటార్లను ఏర్పాటు చేసి నీటిని మళ్లీస్తున్న విషయం గుర్తు చేశారు. మొక్కజొన్న, జొన్న, వరి సాగు చేసుకుని ఆర్థికంగా లాభం పొందడానికి రైతులు ఎంతో శ్రమిస్తున్నారని చెప్పారు. అలాంటి పంటలకు నీరు ఆగిపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారని అందువల్ల తెలుగుదేశం నాయకులు తమ దుష్ట ఆలోచనలను మానుకొని రైతులకు సహకరించాలని కోరారు. వాలంటీర్ల ను ఉగ్రవాదులుగా టిడిపి నాయకులు చెప్పడం దుర్మార్గమని మండిపడ్డారు. రాష్ట్రంలో మరోసారి జగన్ ప్రభుత్వం ఏర్పడుతుందని చెప్పారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్సిపి నాయకులు వేచినేని బాబు, నీలం ప్రవీణ్ కుమార్, జలసూత్రం రామ్మోహన్ రావు, జడ్పిటిసి ఏఈ రాణి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైసిపి నాయకులు

# అద్దంకి నాంచారమ్మ జాతర ప్రారంభం



విద్యుద్దీపాకాంతులతో వెలుగొందుతున్న దేవాలయం

**ప్రజాశక్తి-మోపిదేవి :** మోపిదేవి మండల పరిధిలోని పెదప్రోలు గ్రామంలో కొలువుతీరిన అద్దంకి నాంచారమ్మ అమ్మవారి దర్శనానికి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. వార్షిక జాతర మహోత్సవంలో భాగంగా సోమవారం అమ్మవారి దర్శనానికి ఉదయం నుంచి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఆకుల వెంకట్రామయ్య, అభివృద్ధి కమిటీ చైర్మన్ కుర్రా గురుప్రసాద్ ల ఆధ్వర్యంలో ఆలయ కార్యదర్శి కూరపాటి కోటేశ్వరరావు పర్యవేక్షణలో సోమవారం ఉదయం నుంచి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. తెల్లవారు జాము నుంచి భక్తులు క్యూలైన్‌లో వేచి ఉండి అమ్మవారిని దర్శించు కున్నారు. మహిళా భక్తులు అమ్మవారికి పసుపు, కుంకుమ, చీరలు సమర్పించి, మొక్కుబడులు చెల్లించు కున్నారు. దేవస్థానానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కూరపాటి కోటేశ్వరరావు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన వారికి ఆలయం తరపున పదివేల మందికి పైగా అన్న సమారాధనను



ఆలయంలో పూజలు చేస్తున్న ఎంఎల్ఎ రమేష్‌బాబు

ఏర్పాటు చేశారు. చల్లపల్లి సిఐ సిహెచ్ నాగప్రసాద్, ఎస్ఐ వీర వెంకట సత్యనారాయణలు భక్తులకు భోజనాలు వడ్డించారు. మధ్యాహ్నం శ్రీ గంగానమ్మ అమ్మవారిని భక్తుల కోలాహలాల నడుమ, టపాసులు పేల్చి గ్రామోత్సవానికి తరలించారు. దేవస్థానానికి వెళ్లే దారిలో గల శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం ఎదుట గ్రామానికి చెందిన ఉప్పాల బ్యాడ్ బాయ్స్ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో చిముటూరి అశోక్ జ్ఞాపకార్థం భక్తులకు మజ్జిగను పంపిణీ చేశారు. అలాగే గ్రామానికి చెందిన రజక సంఘం యువకులు భక్తులకు ఏర్పాటు చేసిన చల్లటి రస్నా పంపిణీ కార్యక్రమాన్ని చల్లపల్లి సిఐ సిహెచ్ నాగప్రసాద్, మోపిదేవి ఎస్సై వీర వెంకట సత్యనారాయణ లు ప్రారంభించారు. తొలుత ఉదయం అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు దంపతులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఆది రాంబాబు తదితరులు పాల్గొన్నారు. భక్తుల కోసం ఆలయం తరపున కోలాటం కార్యక్రమాన్ని ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేశారు.

## విశ్వనాథపల్లిలో పోటెత్తిన భక్తులు

**ప్రజాశక్తి- కోడూరు :** కృష్ణానది తీరంలో భక్తుల కొంగుబంగారంగా పూజలందుకుంటున్న విశ్వనాథపల్లిలోని శ్రీ అద్దంకి నాంచారమ్మ జాతర కోలాహలంగా ప్రారంభమైంది. సుదూర ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్దసంఖ్యలో ప్రైవేట్ వాహనాల్లోనూ, ప్రత్యేక బస్సుల ద్వారా తరలివచ్చారు. గుంటూరు, ప్రకాశం జిల్లా భక్తులు అమ్మవారి పుట్టింటివారు కావడంతో అక్కడ మహిళలు అమ్మవారికి పసుపు, కుంకుమ పట్టువస్త్రాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పాల పొంగళ్లు, నైవేద్యాలను ఆలయం వద్దే తయారు చేసి అమ్మవారికి సమర్పించారు. రహదారి పొడవునా భారీవాహనాలు బారులు తీరాయి. ఆలయం మొత్తం పూలతోరణాలు, అరటిపిలకలు వేసి భక్తులకు స్వాగతం పలికారు. గర్భాలయంకు వెళ్లి అమ్మవారిని తాకే భాగ్యం కలగడంతో భక్తులు డప్పువాయిద్యాల నడుమ ప్రభ ఊరేగింపు అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తజనం దర్శనానికి పోటెత్తారు. పలువురు చిన్నారులను ఊయ్యలలో వేసి మొక్కలు తీర్చుకున్నారు. భారీ టెంట్లు, నైవేద్యాలు తయారికి వసతులతో పాటు గ్రామస్తులు 5000 మందికి అన్నసమారాధన ఏర్పాట్లు చేశారు. ఆర్టీసీ ఆధ్వర్యంలో విశ్వనాథపల్లి స్పెషల్ పేరుతో ప్రత్యేక బస్సు సర్వీసులు నడిపారు. అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు సతీసమేతంగా స్థానిక వైసిపి నేతలతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. మండలి రాజబాబు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ఈఓ సీహెచ్ సుధాకర్, కోడూరు మండలం తాసిల్దార్ టి.శ్రీనివాసరావు వీఆర్వోలు, కోడూరు ఎస్సై శిరీష, అవనిగడ్డ సీఐ త్రినాథ్, 200 మంది పోలీస్ సిబ్బందితో, వివిధ శాఖల అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



యాత్రికుల సందడి



# నిర్లక్ష్యం వల్లే తాగునీటి సమస్య



**ప్రజాశక్తి కలెక్టరేట్ (కృష్ణా) :** ఎన్నికల ముందు ప్రతిరోజు ప్రజలకు తాగునీరు అందిస్తామని హామీ ఇచ్చి గద్దెనెక్కిన ప్రజాప్రతినిధులు నేడు రెండు రోజులకి ఒకసారి తాగు నీరు సరఫరా చేస్తాం అని చెప్పడం వెనుక వారి నిర్లక్ష్య దొరణికి అద్దం పడుతుందని సిపిఎం నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం పేర్కోన్నారు. సోమవారం సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో ఈ సందర్భంగా బూర. సుబ్రమణ్యం మాట్లాడుతూ పాలకవర్గానికి మంచినీటి సమస్యపై ముందుచూపుతో ఆలో చిస్తే నేడు రెండు రోజులకు ఒకసారి మంచినీరు ఇచ్చే దుస్థితి ఉండేది కాదన్నారు. ఇప్పటివరకు ఇస్తున్న రోజు విడిచి రోజు ఇచ్చే మంచినీరు కూడా మట్టితో, వాసనతో నిండి ఉంటుందని దీనివల్ల ప్రజలు అనారోగ్యానికి గురి అవుతున్నారన్నారు. నియోజకవర్గ ఇన్చార్జి పేరుతో నగర పాలక సంస్థ లో రాత్రి 9 గంటల వరకు సమీక్షా సమావేశాలు నిర్వహించే వారికి ఈ విషయంపై చర్చి ంచాలని తెలియదా అని ఎద్దేవా చేశారు.క ాబట్టి పాలకవర్గం స్పందించి ప్రజలకు పరిశు భ్రమైన త్రాగునీటిని ప్రతిరోజూ అందించాలని డిమాం డ్ చేశారు. అలాగే టిడ్కో కాలనీ 80 శాతం పైబడి పూర్తయిన కాలనీ గత ఐదు సంవత్సరాల నుంచి నిర్మాణం చేస్తున్న పేరుతో కాలయాపన చేసినేడు కాలనీవాసులకు స్ట్రీట్ లైట్ సౌకర్యం ఏర్పాటు చేయకపోవడం సరైంది కాదన్నారు. టిట్కో కాలనీ వాసులకు వెంటనే మౌలిక వసతులు కల్పించాలని, స్ట్రీట్ లైట్లు, పారిశుద్ధ్యం, మంచినీటి సౌకర్యం వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ కొడాలి శర్మ, పార్టీ నాయకులు సి హెచ్ జయరావు, ఎండి యునస్, ఎన్‌పిఆర్‌డి జిల్లా కార్యదర్శి ఎం ఎస్.నారాయణలు పాల్గొన్నారు.

## గోసవీడు గ్రామపంచాయతీ

### టెండరు ప్రకటన

ఎన్‌టిఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, గోసవీడు గ్రామపంచాయతీకి 2024-25 సంవత్సరానికి ఈ దిగువ తెలుపబడిన పనులు చేయుటకు రోజువారీ కాంట్రాక్టు లేబరు పద్ధతిపై వ్యక్తుల సేవలు అవసరమైనందున ది. 28-3-2024 తేదీన ఉదయం 10-00 గం.ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి గారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. మరియు అదేరోజు 10-30 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరాలు గ్రామపంచాయతీ కార్యాలయం పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | పనివివరం | వ్యక్తుల సేవలు | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | మంచినీటి సరఫరా మోటార్లు ఆపరేటర్లు-1 | ఒక వ్యక్తి | రూ.1000 |
| 2. | పారిశుధ్యం పనులు (స్వీపర్లు)-1 | ఒక వ్యక్తి | రూ.1000 |
| 3. | వీధి దీపాలు రిపేర్లు (ఎలక్ట్రీషియన్)-1 | ఒక వ్యక్తి | రూ.1000 |

**నోట్ :** గ్రామపంచాయతీ ఆర్థిక నిల్వలను అనుసరించి వేతనం చెల్లించబడును. గత అనుభవం వున్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. 2024-25 సం॥ గాను పంచాయతీ వారు ఈ దిగువ పనులకు సామాగ్రి సరఫరా కొరకు కొటేషన్ ద్వారా కోరుచున్నారు. 1) వాటర్ సప్లయ్ సామాగ్రి, మోటారు రిపేర్లు 2) వీధి దీపాల సామాగ్రి 3) బ్లీచింగ్ మరియు సున్నం సరఫరా 4) జెసిబి వర్క్స్

**సం॥ కందిమళ్ళ ప్రశాంత్**
**గ్రామసర్పంచ్, గోసవీడు**

**సం॥ ఐ. శివనాగమణి**
**పంచాయతీ కార్యదర్శి, గోసవీడు**

## నెమలి గ్రామపంచాయతీ

### టెండరు ప్రకటన

ఎన్‌టిఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, నెమలి గ్రామపంచాయతీకి 2024-25 సంవత్సరానికి ఈ దిగువ తెలుపబడిన పనులు చేయుటకు రోజువారీ కాంట్రాక్టు లేబరు పద్ధతిపై వ్యక్తుల సేవలు అవసరమైనందున ది. 28-3-2024 తేదీన మధ్యాహ్నం 2-00 గం.ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి గారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. మరియు అదేరోజు 03-30 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరాలు గ్రామపంచాయతీ కార్యాలయం పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | పనివివరం | వ్యక్తుల సేవలు | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | మంచినీటి సరఫరా మోటార్లు ఆపరేటర్లు-1 | ఒక వ్యక్తి | రూ.1000 |
| 2. | పారిశుధ్యం పనులు (స్వీపర్లు)-1 | ఒక వ్యక్తి | రూ.1000 |
| 3. | వీధి దీపాలు రిపేర్లు (ఎలక్ట్రీషియన్)-1 | ఒక వ్యక్తి | రూ.1000 |

**నోట్ :** గ్రామపంచాయతీ ఆర్థిక నిల్వలను అనుసరించి వేతనం చెల్లించబడును. గత అనుభవం వున్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. 2024-25 సం॥ గాను పంచాయతీ వారు ఈ దిగువ పనులకు సామాగ్రి సరఫరా కొరకు కొటేషన్ ద్వారా కోరుచున్నారు. 1) వాటర్ సప్లయ్ సామాగ్రి, మోటారు రిపేర్లు 2) వీధి దీపాల సామాగ్రి 3) బ్లీచింగ్ మరియు సున్నం సరఫరా 4) జెసిబి వర్క్స్

**సం॥ దుబ్బాకుల రామకృష్ణ**
**గ్రామసర్పంచ్, నెమలి**

**సం॥ ఐ. శివనాగమణి**
**పంచాయతీ కార్యదర్శి, నెమలి**

## గ్రామ పంచాయితీ కార్యాలయము - వెంట్రప్రగడ

### టెండరు నోటీసు

**ఆర్.ఓ .సి .నెం 22/2023** **తేది. 23-03-2024**

కృష్ణా జిల్లా -పెదపారుపూడి మండలం- వెంట్రప్రగడ గ్రామపంచాయితీ నందు 2024-2025 సంవత్సరం నకు కాంట్రాక్టు లేబరు వ్యక్తీగత పద్దతి పై పని చేయుటకు సీల్డుటెండర్లు ది.27-03-2024 వతేదిన మధ్యాహ్నం 2- 00 వరకు గ్రామ పంచాయితీ కార్యాలయము నందు పంచాయితీ కార్యదర్శి గారిచే గాని లేదా వారిచే అనుమతి పోదినవారిచే గాని స్వీకరించబడును.తిరిగి అదే రోజు మద్యానం 2-30 గం అప్పటికి హాజరైన టెండరు దారులు సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును.టెండరు ధఖాల చేయు వారు నిర్ణయించిన ధరావత్తు చెల్లించి టెండరు దఖాల చేయవలెను .మిగిలిన వివరములకు పంచాయితీ కార్యాలయం పని చేయు వేళలందు అడిగి తెలుసుకొనవచ్చును

| వ.నెం. | పనిపేరు | కావాల్సిన వ్యక్తులు | పనికాలం | ధరావత్తు |
|---|---|---|---|---|
| 1. | పారిశుధ్య పనులు నిర్వహణకు | 4 (నలుగురు వ్యక్తుల సేవలు | 1-4-2024 నుండి 31-3-2025 వరకు | 1000/- |
| 2. | రక్షిత మంచినీటి సరఫరా పథకం | 4 (నలుగురు వ్యక్తులు) | -డు- | 1000/- |
| 3. | వీధి విద్యుత్ పనులు రిపేరు | 2 (రెండు) | -డు- | 1000/- |

**గమనిక:-** 1. పంచాయితీ నిదుల లభ్యతన బట్టి చెల్లింపు జరుపబడును
2. గతం లో పంచాయితీ నందు పనిచేసిన వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును
3. టెండర్లు నిర్వహించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయితీ వారికి పూర్తి అధికారం కలదు.

**సం// అప్పికట్ల ఆశాజ్యోతి**
**సర్పంచ్**
**గ్రామ పంచాయితీ,వెంట్రప్రగడ**

**సం// యస్.నరేష్**
**పంచాయితీ కార్యదర్శి**
**గ్రామ పంచాయితీ, వెంట్రప్రగడ**

## గ్రామ పంచాయతి కార్యాలయము, వానపాముల

### టెండరు ప్రకటన

**ఆర్.ఒ.సి.నెం. నిల్/2024** **తేది:22-3-2024**

కృష్ణాజిల్లా, పెదపారుపూడి మండలం, వానపాముల గ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ దిగువ ఉదహరించిన పనులు ది. 01-4-2024 నుండి ది. 31-3-2025 వరకు అనగా ఒక సంవత్సర కాలమునకు పనిచేయుటకు ది. 27-3-2024 వ తేదీ బుధవారం ఉదయం 11.00 గం.లకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి వారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు ఉదయం 12.00 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు ధరావత్తు లేదా హామీపత్రం చెల్లించిన రశీదు ఇందుతో జతపరచవలెను. ప్రభుత్వ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరములు కార్యాలయం పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | పని వివరము | పనిచేయు కాలము | ధరావత్తు లేదా హామీ పత్రం |
|---|---|---|---|
| 1. | రక్షిత మంచినీటి సరఫరా పథకం నిర్వహణ-1 (ఒక వ్యక్తి సేవలు) | ది.1-4-2024 నుండి ది.31-3-2025 వరకు | రూ.1000/-లు లేదా హామీపత్రం |

**గమనిక:** గతంలో ఈ పంచాయతీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2) గ్రామ పంచాయతీ వారి ఆమోదము మేరకు టెండర్లు ఖాయపరచబడును. 3) పంచాయతీ నిధులు నిల్వలను బట్టి సొమ్ము చెల్లించబడును. 4) టెండర్లు స్వీకరించుటకు, తిరస్కరించుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. 5) సంబంధిత అధికారుల నుండి అనుమతి ఉత్తర్వులు పొందిన తదుపరి టెండరులో నమోదు కాబడిన మొత్తము చెల్లించబడును. 6) సింగిల్ టెండర్లు ఆమోదించబడవు.

**సం/- శ్రీ పాతూరి రమేష్**
**సర్పంచ్,**
**గ్రామపంచాయతీ, వానపాముల**

**సం/- శ్రీ నారగం సాంబశివరావు**
**పంచాయతీ కార్యదర్శి,**
**గ్రామపంచాయతీ, వానపాముల**

## మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టు, జగ్గయ్యపేట.

**ఓ.యస్. 115/2022**

బిట్వీన్ :
గద్దే అంజిబాబు ....వాది
మరియు
వెన్నా లక్ష్మీనారాయణ .... ప్రతివాది

టు,
వెన్నా లక్ష్మీనారాయణ, తండ్రి : ఆదినారాయణ, 60 సం॥లు, నివాసం : డోర్ నెం. 8-105/3, అయ్యప్పస్వామి గుడి దగ్గర, జగ్గయ్యపేట, ఎన్‌టిఆర్ జిల్లా.

పై నెంబరు గల దావాలో మీరు ప్రతివాది అయివున్నారు. సదరు దావాలో మీకు అనేక పర్యాయములు దావా సమన్లు శ్రీ కోర్టువారి నుండి పంపినప్పటికీ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొని ఉండలేదు. కావున ది. 27-3-2024వ తేదీన మీరు స్వయంగా గానీ, లాయరుగారి ద్వారా గానీ శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుప వలసినదిగా కోరుతూ ఈ పబ్లికేషన్ ద్వారా తెలియ జేయటమైనది. లేనియెడల శ్రీ కోర్టువారు మీకు పరోక్షంగా తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది: 27-3-2024 **ఇట్లు**

**కాసరగడ్డ నాగేశ్వరరావు,**
**కె.శ్రీనివాసరావు,**
**వాది తరఫు న్యాయవాదులు, జగ్గయ్యపేట.**

## BEFORE THE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION-1, KRISHNA - MACHILIPATNAM

**C.C. NO. 15/2024**

Between :
Bathina Venkata Swamy, Rep by his SPA holder Bathina Padmavathi.... Complainant
AND
1. The Manager, Couvery Motors Private Limited, No.2, Binnyston Garden, Magadi Road, Bangalore- 56023.
2. The Service Manager, M/s Lakshmi Ford, D.No. 4,151, NH-5, Prasadampadu Nagar, Vijayawada, NTR District
,.... Opposite Parties

To,
The Service Manager, M/s Lakshmi Ford, D.No. 4,151, NH-5, Prasadampadu Nagar, Vijayawada, NTR District.

Where as the Hon'ble Consumer Forum issued notice to the 2nd respondant under this paper publication and as such your presence is required to answer the above claim either in person or through your agent / Advocate on 25-4-2024 at 10-30 AM before the forum and submit your submissions if any or else your presence is dispenced and the case will be proceeded further inyour absence. Please take the notice in the above case and appear on 25-4-2024 to answer the above claint before the Hon'ble Forum.

Machilipatnam,
Dt. 22-4-2024

**P.MURALI KRISHNA,**
**Advocate for Complainant**

## ఊటుకూరు గ్రామపంచాయతీ

### టెండరు ప్రకటన

ఎన్‌టిఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, ఊటుకూరు గ్రామపంచాయతీకి 2024-25 సంవత్సరానికి ఈ దిగువ తెలుపబడిన పనులు చేయుటకు రోజువారీ కాంట్రాక్టు లేబరు పద్ధతిపై వ్యక్తుల సేవలు అవసరమైనందున ది. 26-3-2024 తేదీన ఉదయం 10-00 గం.ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి గారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. మరియు అదేరోజు 11-30 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరాలు గ్రామపంచాయతీ కార్యాలయం పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | పనివివరం | వ్యక్తుల సేవలు | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | మంచినీటి సరఫరా మోటార్లు ఆపరేటర్లు-2 | ఇద్దరు వ్యక్తులు | రూ.1000 |
| 2. | పారిశుధ్యం పనులు (స్వీపర్లు)-3 | ముగ్గురు వ్యక్తులు | రూ.1000 |
| 3. | వీధి దీపాలు రిపేర్లు (ఎలక్ట్రీషియన్)-1 | ఒక వ్యక్తి | రూ.1000 |

**నోట్ :** గ్రామపంచాయతీ ఆర్థిక నిల్వలను అనుసరించి వేతనం చెల్లించబడును. గత అనుభవం వున్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. 2024-25 సం॥ గాను పంచాయతీ వారు ఈ దిగువ పనులకు సామాగ్రి సరఫరా కొరకు కొటేషన్ ద్వారా కోరుచున్నారు. 1) వాటర్ సప్లయ్ సామాగ్రి, మోటారు రిపేర్లు 2) వీధి దీపాల సామాగ్రి 3) బ్లీచింగ్ మరియు సున్నం సరఫరా 4) జెసిబి వర్క్స్

**సం॥ బొల్లెపోగు రేణుక**
**గ్రామసర్పంచ్, ఊటుకూరు**

**సం॥ ఐ. శివనాగమణి**
**పంచాయతీ కార్యదర్శి, ఊటుకూరు.**

## అనుముల్లంక గ్రామపంచాయతీ

### టెండరు ప్రకటన

ఎన్‌టిఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, అనుముల్లంక గ్రామపంచాయతీకి 2024-25 సంవత్సరానికి ఈ దిగువ తెలుపబడిన పనులు చేయుటకు రోజువారీ కాంట్రాక్టు లేబరు పద్ధతిపై వ్యక్తుల సేవలు అవసరమైనందున ది. 27-3-2024 తేదీన మధ్యాహ్నం 12-00 గం.ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి గారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. మరియు అదేరోజు 12-30 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరాలు గ్రామపంచాయతీ కార్యాలయం పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | పనివివరం | వ్యక్తుల సేవలు | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | మంచినీటి సరఫరా మోటార్లు ఆపరేటర్లు-1 | ఒక వ్యక్తి | రూ.1000 |
| 2. | పారిశుధ్యం పనులు (స్వీపర్లు)-1 | ఒక వ్యక్తి | రూ.1000 |
| 3. | వీధి దీపాలు రిపేర్లు (ఎలక్ట్రీషియన్)-1 | ఒక వ్యక్తి | రూ.1000 |

**నోట్ :** గ్రామపంచాయతీ ఆర్థిక నిల్వలను అనుసరించి వేతనం చెల్లించబడును. గత అనుభవం వున్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. 2024-25 సం॥ గాను పంచాయతీ వారు ఈ దిగువ పనులకు సామాగ్రి సరఫరా కొరకు కొటేషన్ ద్వారా కోరుచున్నారు. 1) వాటర్ సప్లయ్ సామాగ్రి, మోటారు రిపేర్లు 2) వీధి దీపాల సామాగ్రి 3) బ్లీచింగ్ మరియు సున్నం సరఫరా 4) జెసిబి వర్క్స్

**సం॥ అత్తునూరి దీప్తి**
**గ్రామసర్పంచ్, అనుముల్లంక**

**సం॥ ఐ. శివనాగమణి**
**పంచాయతీ కార్యదర్శి, అనుముల్లంక**

## అమ్మిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ

### టెండరు ప్రకటన

ఎన్‌టిఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, అమ్మిరెడ్డిగూడెం గ్రామపంచాయతీకి 2024-25 సంవత్సరానికి ఈ దిగువ తెలుపబడిన పనులు చేయుటకు రోజువారీ కాంట్రాక్టు లేబరు పద్ధతిపై వ్యక్తుల సేవలు అవసరమైనందున ది. 27-3-2024 తేదీన మధ్యాహ్నం 02-00 గం.ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి గారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. మరియు అదేరోజు 02-30 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరాలు గ్రామపంచాయతీ కార్యాలయం పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | పనివివరం | వ్యక్తుల సేవలు | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | మంచినీటి సరఫరా మోటార్లు ఆపరేటర్లు-1 | ఒక వ్యక్తి | రూ.1000 |
| 2. | పారిశుధ్యం పనులు (స్వీపర్లు)-1 | ఒక వ్యక్తి | రూ.1000 |
| 3. | వీధి దీపాలు రిపేర్లు (ఎలక్ట్రీషియన్)-1 | ఒక వ్యక్తి | రూ.1000 |

**నోట్ :** గ్రామపంచాయతీ ఆర్థిక నిల్వలను అనుసరించి వేతనం చెల్లించబడును. గత అనుభవం వున్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. 2024-25 సం॥ గాను పంచాయతీ వారు ఈ దిగువ పనులకు సామాగ్రి సరఫరా కొరకు కొటేషన్ ద్వారా కోరుచున్నారు. 1) వాటర్ సప్లయ్ సామాగ్రి, మోటారు రిపేర్లు 2) వీధి దీపాల సామాగ్రి 3) బ్లీచింగ్ మరియు సున్నం సరఫరా 4) జెసిబి వర్క్స్

**సం॥ బజ్జూరి చంద్రవేఖర్**
**గ్రామసర్పంచ్, అమ్మిరెడ్డిగూడెం**

**సం॥ ఐ. శివనాగమణి**
**పంచాయతీ కార్యదర్శి,అమ్మిరెడ్డిగూడెం**

## పెద్దకొమెర గ్రామపంచాయతీ

### టెండరు ప్రకటన

ఎన్‌టిఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, పెద్దకొమెర గ్రామపంచాయతీకి 2024-25 సంవత్సరానికి ఈ దిగువ తెలుపబడిన పనులు చేయుటకు రోజువారీ కాంట్రాక్టు లేబరు పద్ధతిపై వ్యక్తుల సేవలు అవసరమైనందున ది. 26-3-2024 తేదీన మధ్యాహ్నం 12-00 గం.ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి గారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. మరియు అదేరోజు 12-30 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరాలు గ్రామపంచాయతీ కార్యాలయం పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | పనివివరం | వ్యక్తుల సేవలు | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | మంచినీటి సరఫరా మోటార్లు ఆపరేటర్లు-2 | ఇద్దరు వ్యక్తులు | రూ.1000 |
| 2. | పారిశుధ్యం పనులు (స్వీపర్లు)-6 | ఆరుగురు వ్యక్తులు | రూ.1000 |
| 3. | వీధి దీపాలు రిపేర్లు (ఎలక్ట్రీషియన్)-1 | ఒక వ్యక్తి | రూ.1000 |

**నోట్ :** గ్రామపంచాయతీ ఆర్థిక నిల్వలను అనుసరించి వేతనం చెల్లించబడును. గత అనుభవం వున్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. 2024-25 సం॥ గాను పంచాయతీ వారు ఈ దిగువ పనులకు సామాగ్రి సరఫరా కొరకు కొటేషన్ ద్వారా కోరుచున్నారు. 1) వాటర్ సప్లయ్ సామాగ్రి, మోటారు రిపేర్లు 2) వీధి దీపాల సామాగ్రి 3) బ్లీచింగ్ మరియు సున్నం సరఫరా 4) జెసిబి వర్క్స్

**సం॥ వేముల కస్తూరి**
**గ్రామసర్పంచ్, పెద్దకొమెర**

**సం॥ వేముల నరసింహారావు**
**పంచాయతీ కార్యదర్శి, పెద్దకొమెర**

## మొదటిపేజీ తరువాయి

# పల్లె గొంతెండుతోంది..!

మహిళలు విమర్శిస్తున్నారు. 600 కుటుంబాలు తాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునే అధికారి లేరని అంటున్నారు. పంచాయతీ అధికారులు ఎన్నికల పనిలో ఉన్నారు. జనం సమస్యలు వినే నాధుడు లేకపోయారు. ఇక ముస్తాబాద కొండగట్టు. పురుషోత్తపట్నం, కొండపావులూరు, గొల్లనపల్లి, చిక్కవరం, కొత్తగూడెం, వీరపనేనిగూడెం, మెట్లపల్లి, గన్నవరం, వివన్ పురం గ్రామాల్లో నీ టిసమస్యతో ప్రజలు అగచాట్లు పడుతున్నారు.

చెరువుల్లో నీరు లేకపోవడంతో భూగర్భ జలాలు తగ్గుముఖం పడుతున్నాయి. బోర్లు బోరుమనడంతో ట్యాంకులకు నీరెక్కడం లేదు. డైరెక్టుగా మోటార్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నా మెరక ఏరియాలకు నీరందడం లేదు. ప్రత్యేక అధికారుల పాలనలో అన్నీ సమస్యలే ఉన్నాయని, తాగునీటి సమస్యపై దష్టి పెట్టడం లేదంటున్నారు. కొత్తగూడెంలో బావుల్లో నీరు ఇక్కిపోయింది. బోర్లలో నీరు తగినంతగా రావడ లేదని జనాలు చెబుతున్నారు.

**పైలెట్ స్కీంలు మూత..**

గన్నవరం మండలం తెంపల్లి, అల్లాపురంలో కోట్లాది రూపాయలతో ఏర్పాటు చేసిన పైలెట్ స్కీంలు మూతపడ్డాయి. వేసవి రాకముందే నీరు లేక అవి నిరుపయోగంగా మారాయి. అధికారుల నిర్లక్ష్యమే కారణమని ప్రజలు చెప్పారు. ఏలూరు కాలువలో నీరు ఉండ గా మోటార్ల ద్వారా నీటిని పైలెట్ చెరువు లకు మళ్లించాల్సి ఉంది. అయితే అధికారులు పట్టించుకోకపోవడంతో నీరు రావడం లేదు. 20 గ్రామా లకు తాగు నీటిని అందిచాల్సిన స్కీంలు ఖాళీగా మిగి లాయి. ప్రతి ఏడాదీ లక్షలాది రూపాయలు కాం ట్రాక్టర్ తీసుకుం టున్నారు. వేసవి వచ్చే సరికి నీరు లేకుండా పోతుంది. మంచినీటిసమస్య పెరగడానిక ఇదొక కారమని చెప్పాలి.

# పొత్తులు చిక్కులు

పరిణామాల్లో బుద్ధప్రసాద్ టిడిపిలో చేరారు. 2014, 2019 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేశారు. గత ఎన్నికల్లో వైసిపి హవాలో ఓటమిపాలయ్యారు. ఈ సీటును జనసేనకు కేటాయించడాన్ని టిడిపి శ్రేణులు అంగీకరించడం లేదు. తాజాగా నియోజకవర్గంలోని అవనిగడ్డ, కోడూరు, నాగాయలంక, మోపిదేవి, చల్లపల్లి, ఘంటసాల మండలాలకు చెందిన టిడిపి మండల అధ్యక్షులు, ముఖ్యనాయకులు పార్టీ అవనిగడ్డ కార్యాలయంలో సమావేశమై అవనిగడ్డ అసెంబ్లీ టిక్కెట్‌ను బుద్ధ ప్రసాద్‌కు ఇవ్వాలని ఆ పార్టీ అధిష్టానాన్ని డిమాండ్ చేశారు. సీటు ఇవ్వకుంటే రాజీనామాలకు సిద్ధపడుతామని హెచ్చరించారు. టిడిపి టిక్కెట్ ఇవ్వకుంటే బుద్ధప్రసాద్ ఇండిపెండెంట్‌గా పోటీ చేసేందుకు సిద్ధపడుతున్నారనే ఊహాగానాలు వినవస్తున్నాయి.

సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి కూటమి పొత్తులో భాగంగా జిల్లాలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో మచిలీపట్నం, పెడన, అవనిగడ్డ మూడు అసెంబ్లీ స్థానాలు జనసేన కోరింది. మచిలీపట్నం పార్లమెంట్‌తోపాటు అవనిగడ్డ అసెంబ్లీ స్తానాలను టిడిపి జనసేనకు కేటాయించింది. ఈ సీట్లలో అభ్యర్థులను ప్రకటించడంలో జనసేన తీవ్ర జాప్యం చేస్తోంది. రోజుకో అభ్యర్థి పేరు ముందుకు వస్తోంది. తాజాగా జనసేన అవనిగడ్డ అభ్యరిని నిర్ణయించేందుకు ముగ్గురు పేర్లతో సర్వే నిర్వహిస్తోంది. బండ్రెడ్డి రామకృష్ణ, విక్రుతి శ్రీనివాసరావు, బండి రామకృష్ణ పేరుతో నియోజకవర్గంలో సర్వే నిర్వహిస్తోంది. సర్వేలో భాగంగా పవన్ కళ్యాణ్ వాయిస్‌తో పోటీ చేసేందుకు ఈ ముగ్గురు అభ్యర్థుల్లో ఒకరి పేరు సూచించాల్సిందిగా ఫోన్‌లు చేసి అడుగుతున్నారు. ఈ పరిస్థితుల్లో టిడిపి శ్రేణులు అడ్డం తిరగడం జనసేన నాయకులకు, అభిమానులను షాక్‌కు గురిచేస్తోంది. పొత్తు ధర్మం పాటించాలని టిడిపి నేతలను వేడుకుంటున్నారు.

**పెనమలూరు రూటులోనే అవనిగడ్డ**

టిడిపి పెనమలూరు నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్న బోడే ప్రసాద్‌కు తొలుత ఆ పార్టీ అధిష్టానం సీటు నిరాకరించింది. పార్టీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నియోజవర్గంలోని ముఖ్య నాయకులంతా బోడేకు అనుకూలంగా టిడిపికి రాజీనామా చేశారు. బోడే ప్రసాద్ ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తారని ప్రకటించారు. మూడో జాబితాలో బోడే ప్రసాద్ పేరును టిడిపి అధిష్టానం ప్రకటించింది. ఈ క్రమంలోనే అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గంలోనూ బుద్ధ ప్రసాద్‌కు సీటు కేటాయించడానికి టిడిపి నాయకులు అధిష్టానంపై ఒత్తిడి తెచ్చేప్రయత్నం చేస్తున్నారు. టిడిపి సీటు కేటాయించుకున్నా ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తారని హెచ్చరించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

# పశ్చిమ నుంచి సుజనాచౌదరి

సీటు ఇవ్వడాన్ని టిడిపికి చెందిన ముస్లిం నేతలు, తటస్థులు వ్యతిరేకించే అవకాశం ఉందని కూడా టాక్ వినిపిస్తోంది. పశ్చిమలో ముస్లిం మైనారిటీలు సుమారు 40 నుంచి 45 వేల వరకు ఉన్నారు. దేశ వ్యాప్తంగా బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్, భజరంగ్ దళ వంటి సంస్థలు ముస్లిం మైనారిటీ వర్గాలపై చేసిన దాడులు, ఇటీవల మోడీ ప్రభుత్వం తెరపైకి తీసుకొచ్చిన సిఎఎ నేపథ్యంలో ఆ వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చే అవకాశం ఉందని కూడా ఆ పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో వీటన్నింటికీ చెక్ పెట్టి సుజనాచౌదరి ఎలా ముందుకు వెళ్తారనేది ప్రశ్నార్థకంగా మారింది.

### గ్రామ పంచాయతి - సుల్తానగరం
**టెండరు ప్రకటన**

**ఆర్.సి.నెం. నిల్/2024** — **ది. 20-3-2024**

కృష్ణాజిల్లా, మచిలీపట్నం మండలం, సుల్తానగరం గ్రామపంచాయతీలో ఒక సంవత్సరకాలం కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు ఏజన్సీ ద్వారా సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును. సదరు టెండర్లు ది.31-3-2024వ తేది మధ్యాహ్నం 01.00 గం॥ల వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం గం॥ 02-00 ని॥లకు హాజరైన టెండరు దారుల సమక్షములో తెరవబడును.

| వ.నెం. | పనివివరము | కాలపరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | పారిశుధ్యపనులు నిర్వహణకు ఒక వ్యక్తి సేవలు | ది. 1-4-2024 నుండి ది. 31-3-2025 వరకు | రూ. 1000/- |
| 2. | వీధిలైట్లు రిపేరు నిమిత్తం ఎలక్ట్రీషియన్ ఒక వ్యక్తి సేవలు | ది. 1-4-2024 నుండి ది. 31-3-2025 వరకు | రూ. 1000/- |

**నోట్:** గతములో పని చేసినవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. మరియు పంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును. మరియు టెండర్లు స్వీకరించుటకు గాని తిరస్కరించుటకు గాని పంచాయితీకి కార్యదర్శికి అధికారము కలదు.

**సం// ఎం.ప్రవీణ్,**
**పంచాయితీ కార్యదర్శి, సుల్తానగరం,**
**మచిలీపట్నం మండలం, కృష్ణాజిల్లా.**

### గ్రామ పంచాయతి - నెలకుర్రు
**టెండరు ప్రకటన**

**ఆర్.సి.నెం. నిల్/2024** — **ది. 20-3-2024**

కృష్ణాజిల్లా, మచిలీపట్నం మండలం, నెలకుర్రు గ్రామపంచాయతీలో ఒక సంవత్సరకాలం కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు ఏజన్సీ ద్వారా సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును. సదరు టెండర్లు ది.31-3-2024వ తేది మధ్యాహ్నం 01.00 గం॥ల వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం గం॥ 02-00 ని॥లకు హాజరైన టెండరు దారుల సమక్షములో తెరవబడును.

| వ.నెం. | పనివివరము | కాలపరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | పారిశుధ్య పనులు నిర్వహణకు ఒక వ్యక్తి సేవలు | ది. 1-4-2024 నుండి ది. 31-3-2025 వరకు | రూ. 1000/- |
| 2. | వీధిలైట్లు రిపేరు నిమిత్తం ఎలక్ట్రీషియన్ ఒక వ్యక్తి సేవలు | ది. 1-4-2024 నుండి ది. 31-3-2025 వరకు | రూ. 1000/- |
| 3. | ట్యాంక్ వాచర్-మోటారు ఆపరేటరు ఒక వ్యక్తి సేవలు | ది. 1-4-2024 నుండి ది. 31-3-2025 వరకు | రూ. 1000/- |

**నోట్:** గతములో పని చేసినవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. మరియు పంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును. మరియు టెండర్లు స్వీకరించుటకు గాని తిరస్కరించుటకు గాని పంచాయితీకి కార్యదర్శికి అధికారము కలదు.

**సం// వి.రాంబాబు**
**పంచాయితీ కార్యదర్శి,నెలకుర్రు**
**మచిలీపట్నం మండలం, కృష్ణాజిల్లా.**

### గ్రామ పంచాయతి - బుద్దాలపాలెం
**టెండరు ప్రకటన**

**ఆర్.సి.నెం. నిల్/2024** — **ది. 20-3-2024**

కృష్ణాజిల్లా, మచిలీపట్నం మండలం, బుద్దాలపాలెం గ్రామపంచాయతీలో ఒక సంవత్సరకాలం కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు ఏజన్సీ ద్వారా సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును. సదరు టెండర్లు ది. 29-3-2024వ తేది ఉదయం 11.00 గంటల వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 12-00 గంటలకు హాజరైన టెండరు దారుల సమక్షములో తెరవబడును.

| వ.నెం. | పనివివరము | కాలపరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | పారిశుధ్యపనులు నిర్వహణకు ఒక వ్యక్తి | ది. 1-4-2024 నుండి ది. 31-3-2025 వరకు | రూ. 1000/- |
| 2. | వీధిలైట్లు నిర్వహణ కొరకు ఒక వ్యక్తి | ది. 1-4-2024 నుండి ది. 31-3-2025 వరకు | రూ. 1000/- |

**నోట్:** గతములో పని చేసినవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. మరియు పంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును. మరియు టెండర్లు స్వీకరించుటకు గాని తిరస్కరించుటకు గాని పంచాయితీకి కార్యదర్శికి అధికారము కలదు.

**సం// పి.సుకుమార్**
**పంచాయితీ కార్యదర్శి, బుద్దాలపాలెం**
**మచిలీపట్నం మండలం, కృష్ణాజిల్లా.**

### మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం 9వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో
**I.A.No.31/2022 in A.S.No.8/2019**

**Between:**
దొండపాటి వెంకటసత్యనారాయణ (డైడ్) & ఆదర్స్
...పిటీషనర్స్/అప్పిలెంట్స్

AND

1)దొండపాటి నాగమణిమ్మ (డైడ్)
2)దొండపాటి సూర్యనారాయణ & ఆదర్స్
...రెస్పాండెంట్స్/రెస్పాండెంట్స్

To, **రెస్పాండెంట్స్ 8 & 9 :**
**R8)** దొండపాటి నాగలక్ష్మి W/o.(లేటు) వెంకట సుబ్బయ్య, ఉరిమి, పెడన మండలం.
**R9)** దొండపాటి సాగరిక D/o.(లేటు) వెంకట సుబ్బయ్య, ఉరిమి, పెడన మండలం.

పై నెంబరు I.A.No.31/2022 in A.S.No.8/2019 లో 8, 9వ రెస్పాండెంట్స్ అయిన మీ హాజరు నిమిత్తం ది.19.4.2024 నకు వాయిదా అయివున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం॥ 10.30 ని॥లకు మీరు స్వయముగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ పై కోర్టు వారి యెదుట హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపు కొనగలరు లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును అని యిందు మూలంగా తెలియజేయటమైనది.

**(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)**
వాయిదా తేది:19-04-2024

మచిలీపట్నం, — **సోడిశెట్టి బాలాజీరావు**
ది.25-3-2024 — **న్యాయవాది, మచిలీపట్నం.**

### గ్రామ పంచాయతి - పోతేపల్లి
**టెండరు ప్రకటన**

**ఆర్.సి.నెం. నిల్/2024** — **ది. 20-3-2024**

కృష్ణాజిల్లా, మచిలీపట్నం మండలం, పోతేపల్లి గ్రామపంచాయతీలో ఒక సంవత్సరకాలం కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు ఏజన్సీ ద్వారా సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును. సదరు టెండర్లు ది. 29-3-2024వ తేది ఉదయం 11.00 గంటల వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 12-00 గంటలకు హాజరైన టెండరు దారుల సమక్షములో తెరవబడును.

| వ.నెం. | పనివివరము | కాలపరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | పారిశుధ్యపనులు నిర్వహణకు 5 గురు వ్యక్తులను సప్లయ్ చేయుట | ది. 1-4-2024 నుండి ది. 31-3-2025 వరకు | రూ. 1000/- |
| 2. | వీధిలైట్లు నిర్వహణ కొరకు ఇద్దరు వ్యక్తులను సప్లయ్ చేయుట | ది. 1-4-2024 నుండి ది. 31-3-2025 వరకు | రూ. 1000/- |

**నోట్:** గతములో పని చేసినవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. మరియు పంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును. మరియు టెండర్లు స్వీకరించుటకు గాని తిరస్కరించుటకు గాని పంచాయితీకి కార్యదర్శికి అధికారము కలదు.

**సం// జి.ఎస్.వి.ఎన్.ఎ. నరసింహారావు**
**పంచాయితీ కార్యదర్శి, పోతేపల్లి.**

### గ్రామ పంచాయతి - మేకావానిపాలెం
**టెండరు ప్రకటన**

**ఆర్.సి.నెం. నిల్/2024** — **ది. 20-3-2024**

కృష్ణాజిల్లా, మచిలీపట్నం మండలం, మేకావానిపాలెం గ్రామపంచాయతీలో ఒక సంవత్సరకాలం కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు ఏజన్సీ ద్వారా సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును. సదరు టెండర్లు ది. 29-3-2024వ తేది మధ్యాహ్నం 2.00 గంటల వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 3-00 గంటలకు హాజరైన టెండరు దారుల సమక్షములో తెరవబడును.

| వ.నెం. | పనివివరము | కాలపరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | పారిశుధ్యపనులు నిర్వహణకు 4 గురు వ్యక్తులను సప్లయ్ చేయుట | ది. 1-4-2024 నుండి ది. 31-3-2025 వరకు | రూ. 1000/- |
| 2. | వీధి దీపముల నిర్వహణ కొరకు ఒక వ్యక్తిని సప్లయ్ చేయుట | ది. 1-4-2024 నుండి ది. 31-3-2025 వరకు | రూ. 1000/- |

**నోట్:** గతములో పని చేసినవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. మరియు పంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును. మరియు టెండర్లు స్వీకరించుటకు గాని తిరస్కరించుటకు గాని పంచాయితీకి కార్యదర్శికి అధికారము కలదు.

**సం// జి.ఎస్.వి.ఎన్.ఎ. నరసింహారావు**
**పంచాయితీ కార్యదర్శి, మేకావానిపాలెం.**

### గ్రామ పంచాయతి - కరగ్రహారం
**టెండరు ప్రకటన**

**ఆర్.సి.నెం. నిల్/2024** — **ది. 20-3-2024**

కృష్ణాజిల్లా, మచిలీపట్నం మండలం, కరగ్రహారం గ్రామపంచాయతీలో ఒక సంవత్సరకాలం కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు ఏజన్సీ ద్వారా సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును. సదరు టెండర్లు ది. 29-3-2024వ తేది మధ్యాహ్నం 3.00 గంటల వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదేరోజు సాయంత్రం 4-00 గంటలకు హాజరైన టెండరు దారుల సమక్షములో తెరవబడును.

| వ.నెం. | పనివివరము | కాలపరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | పారిశుధ్యపనులు నిర్వహణకు ఇద్దరు వ్యక్తులను సప్లయ్ చేయుట | ది. 1-4-2024 నుండి ది. 31-3-2025 వరకు | రూ. 1000/- |
| 2. | వీధి దీపముల నిర్వహణ కొరకు ఒక వ్యక్తిని సప్లయ్ చేయుట | ది. 1-4-2024 నుండి ది. 31-3-2025 వరకు | రూ. 1000/- |

**నోట్:** గతములో పని చేసినవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. మరియు పంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును. మరియు టెండర్లు స్వీకరించుటకు గాని తిరస్కరించుటకు గాని పంచాయితీకి కార్యదర్శికి అధికారము కలదు.

**సం// జి.ఎస్.వి.ఎన్.ఎ. నరసింహారావు**
**పంచాయితీ కార్యదర్శి, కరగ్రహారం.**

### గ్రామ పంచాయతి - అరిశేపల్లి
**టెండరు ప్రకటన**

**ఆర్.సి.నెం. నిల్/2024** — **ది. 20-3-2024**

కృష్ణాజిల్లా, మచిలీపట్నం మండలం, అరిశేపల్లి గ్రామపంచాయతీలో ఒక సంవత్సరకాలం కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు ఏజన్సీ ద్వారా సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును. సదరు టెండర్లు ది. 29-3-2024వ తేది ఉదయం 11.00 గంటల వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 12-00 గంటలకు హాజరైన టెండరు దారుల సమక్షములో తెరవబడును.

| వ.నెం. | పనివివరము | కాలపరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | పారిశుధ్యపనులు నిర్వహణకు నలుగురు వ్యక్తులను సప్లయ్ చేయుట | ది. 1-4-2024 నుండి ది. 31-3-2025 వరకు | రూ. 1000/- |
| 2. | వీధిలైట్లు నిర్వహణ కొరకు ఒక వ్యక్తి | ది. 1-4-2024 నుండి ది. 31-3-2025 వరకు | రూ. 1000/- |
| 3. | ట్యాంక్ వాచర్-మోటారు ఆపరేటరు ఒక వ్యక్తి | ది. 1-4-2024 నుండి ది. 31-3-2025 వరకు | రూ. 1000/- |

**నోట్:** గతములో పని చేసినవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. మరియు పంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును. మరియు టెండర్లు స్వీకరించుటకు గాని తిరస్కరించుటకు గాని పంచాయితీకి కార్యదర్శికి అధికారము కలదు.

**సం// పి.సుకుమార్**
**పంచాయితీ కార్యదర్శి, అరిశేపల్లి.**

## ఎన్నికల పాస్‌లకు మీడియా ప్రతినిధుల నుంచి పేర్లు ఆహ్వానం

**ప్రజాశక్తి - విజయవాడ :** 2024 సాధారణ ఎన్నికలకు సంబంధించి మీడియా ప్రతినిధులకు ఎన్నికల పాస్‌లు మంజూరు చేయడానికి పేర్లు ప్రతిపాదించాలని ఎన్‌టిఆర్ జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి తెలిపారు. ఈ మేరకు సోమవారం ప్రకటన విడుదల చేశారు. ప్రతిపాదించిన కార్యాలయం నుండి సంబంధిత ప్రతినిధుల పేర్ల జాబితాను కమిషనర్ సమాచార పౌరసంబంధాల శాఖ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి ముందుగా అందజేయాలని తెలిపారు. ప్రొఫార్మాలో సూచించిన విధంగా వివరాలను పూర్తి చేసి నాలుగు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలను జత చేసి విజయవాడ, గోపాలరెడ్డి రోడ్డులో రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహ ఆవరణలో ఉన్న జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. వరుస సంఖ్య - పేరు- హోదా - ఆధార్ నెంబర్- ఫోన్ నెంబర్- అక్రిడేషన్ నెంబర్-ప్రతిపాదించిన నియోజకవర్గం ప్రకారంగా వివరాలు పంపించాలని వారు కోరారు.

## వైసిపి నాయకుడికి పితృవియోగం

**ప్రజాశక్తి, భవానీ పురం :** పశ్చిమ నియోజకవర్గము 43వ డివిజన్ కు చెందిన వైసీపీ నాయకులు దూది బ్రహ్మయ్య తండ్రి దూది పెద్దన్న (70) సోమవారం మధ్యాహ్నం అనారో గ్యంతో మృతిచెందారు. ఆయనకు ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఆరు నెలల క్రితం భార్య మతి చెందింది. గత కొంత రోజులుగా తీవ్ర అనారోగ్యానికి గురి . అయిన దూది పెద్దన్న సోమవారం మతి చెందడంతో ఆయన భౌతిక దేహాన్ని భవానిపురం ఊర్మిళ నగర్ లోని ఆయన స్వగహానికి తరలించారు. ఆయన మతి పట్ల కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. పలువురు బంధువులు, పార్టీ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన అంత్యక్రియలు మంగళవారం నిర్వహించనున్నట్లు కుమారుడు దూది బ్రహ్మయ్య తెలిపారు.

## కెఎల్‌యు విద్యార్థుల ఫ్లాష్ మాబ్

**ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ :** కె.ఎల్ డీమ్డ్ యూనివర్సిటీలోని బి.ఎ.ఐ.ఎ.ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 27,28 తేదీల్లో నిర్వహించబోయే జాతీయ స్థాయి సాహిత్య, విజ్ఞాన, సాంస్కృతిక యువజనోత్సవం 'ఆత్రోబ్-2024ను పురస్కరిం చుకుని విద్యార్థులు ఫ్లాష్ మాబ్‌ను సోమవారం విజయ వాడలోని ట్రెండ్ సెట్‌మాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎ ఐఎఎస్ విభాగాధిపతి డాక్టర్ బి.శివనాగయ్య మాట్లాడుతూ ఈ ఫ్లాష్ మాబ్‌లో విద్యార్థులు ఈ కార్యక్రమ ప్రాముఖ్యతను చాటే విధంగా తమ సంగీత, నాట్య విన్యాసాలతో యువతను ఉర్రూతలూగించారు. మాక్ పార్లమెంటు, క్విజ్ పోటీలు, దేశీయ, పాశ్చాత్య నృత్యం, సంగీతం, సాంకేతిక, సాహిత్య, చిత్రలేఖన, డిజె.నైట్ మొదలైన అనేక అంశాల్లో పోటీలను నిర్వహిస్తున్నారని తెలిపారు. కె.ఎల్.యూనివర్సిటీ బి.ఎ.ఐ.ఎ.ఎస్ ఆధ్వర్యంలో, యూనివర్సిటీ ఆవరణలో నిర్వహించబోయే ఈ యువజనోత్సవాన్ని ఆకర్షించే ఫ్లాష్ మాబ్‌ను అధిక సంఖ్యలో జనం తిలకించారు. వివిధ పోటీల్లో పాల్గొనటానికి అనేక కళాశాలల విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమాలు నిర్వహించినందుకు యూనివర్సిటీ ఎంహెచ్ ఎస్.డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు, బి.ఎ.విభాగ అధిపతి డాక్టర్ బి.శివనాగయ్య విద్యార్థులను అభినందించారు. ఆర్ట్స్ విభాగ ఉప అధిపతి డాక్టర్ కె.అనిల్ కుమార్, డాక్టర్ ఆర్.సాయికుమార్, కార్యక్రమ కన్వీనర్లు డాక్టర్ జి.వెంకటేశ్వర్లు, డాక్టర్ బాలాజీ మానసారావు, విద్యార్థి కో-ఆర్డినేటర్లు స్వామి, అశోక్ తదితరులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.



# నగరాన్ని భ్రష్టుపట్టించిన పాలకులు

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు
### మార్పుకోసం పాదయాత్రలో పలు సమస్యలు విన్నవించిన ప్రజలు



సింగ్‌నగర్‌లో మహిళతో మాట్లాడుతున్న బాబూరావు

**ప్రజాశక్తి - అజిత్ సింగ్ నగర్ :** టిడిపి అధికారం ఉండగా రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదని అదేవిధంగా వైసీపీ ప్రభుత్వం కూడా చేసింది ఏమీ లేదని విజయవాడ నగరాన్ని ఈ పార్టీలో భ్రష్టు పట్టించారని విజయవాడ కోసం చేసిందేమీ లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు అన్నారు. కృష్ణహోటల్ సెంటర్లో సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో బిజెపి రాష్ట్రంలో టిడిపి, జనసేన, వైసిపిలను ఓడించాలని పిలుపునిచ్చారు. చెత్త పన్ను ఇంటి పన్ను కరెంట్ ఛార్జీలు విపరీతంగా పెరిగిపోవడంతో వంటగ్యాస్ ఎలక్షన్ కోసం తగ్గించి మళ్లీ వెంటనే పెంచుతారని పెట్రోలు ధరలు తగ్గే పరిస్థితి లేదని నిత్యావసర వస్తువుల ధరలు అధికంగా పెంచారని ఖాళీ స్థలాలపై అధికంగా పన్ను వేస్తున్నారని ట్రేడ్ యూనియన్ పేరుతో వ్యాపారస్తులపై అధిక పన్ను వేస్తున్నారని అన్నారు. ఇల్లు కట్టుకోవాలంటే అధిక పన్ను వేస్తున్నారని డ్రైనేజీ వ్యవస్థ లేకపోయినా పట్టించుకునే నాధుడు లేడని విజయవాడ నగరంలో దోమలు విపరీతంగా పెరుగుతున్నాయని వాటిపై చర్యలు తీసుకోకపోవడం దారుణమని అన్నారు. విజయవాడలో బ్రిడ్జిలు సగంలో వదిలేశారని నగర అభివృద్ధి ఏం జరిగిందో చెప్పాలని డిమాండ్ చేశారు. మురికి కాలవలు శుభ్రం చేయడం కోసం 460 కోట్లు కేటాయించారనీ వాటిలో సగం కూడా ఖర్చు చేయకపోవడం, మురికి కాలువలు పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. కార్పొరేషన్ మొత్తాన్ని అవినీతిమయం చేశారన్నారు. కాలవ గట్టుపై ఉన్న ఇళ్లు తీయించి అభివృద్ధి చేస్తామని చెప్పి ఇంతవరకు పట్టించుకోలేదన్నారు. విజయవాడ నగరం అభివృద్ధి చెందాలంటే సిపిఎంకు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణరావు తదితరులు పాల్గొన్నారు. సెంట్రల్ నియోజకవర్గం సింగ్‌నగర్ డాబా డాబా కొట్టు సెంటర్లో ఇంటింటికి పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేశారు. బాబురావు మాట్లాడుతూ దేశాన్ని వంచించిన బిజెపి ప్రభుత్వం గతంలో చేసిన టిడిపి జనసేన ప్రభుత్వం గానీ ప్రస్తుత పాలక వైసిపినాయకులు గానీ ప్రజల అవసరాల్లో తీర్చలేలేదని మహిళల నుండి వస్తున్న విన్నపాలు స్పందిస్తూ డ్రైనేజీ సమస్య అధికంగా ఉందని సింగ్‌నగర్లో మాన్యువల్స్ పగిలిపోవడం దుర్వాసన వస్తున్నాయని స్థానిక ప్రజలు తెలియజేస్తున్నారన్నారు. రాబోవు ఎన్నికల్లో సిపిఎంకు మద్దతు తెలుపుదామని మహిళలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణరావు డివైఎఫ్ఐ కార్యదర్శి నజీముద్దీన్ కెవిఎస్ మూర్తి, సిఐటియు నాయకులు పాత్రు మునిసిపల్ వర్కర్స్ నాయకులు స్టీఫెన్ బాబు కార్యకర్తలు సోమేశ్వరావు వెంకటేశ్వరరావు మాధవ్ తదితరులు పాల్గొన్నారు. **విజయవాడ :** సత్యనారాయణపురంలో



సత్యనారాయణపురంలో మహిళతో మాట్లాడుతూ...

"మార్పు కోసం సిపిఎం" పాదయాత్ర, ఇంటింటి ప్రచారంలో సత్యనారాయణపురం ప్రాంత పార్టీ కార్యాలయాన్ని బాబూరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ...బిజెపి, వైసిపి గడిచిన ఈ ఐదేళ్ల పాలనలో రూ. వెయ్యి కోట్లు ఇంటి పన్నుల భారాలు మోపాయని అన్నారు. శాశ్వత భారం వేసే ఆస్తి విలువ ఆధారిత ఇంటి పన్ను విధానం పాపం ప్రధాని మోడీ, సిఎం జగన్మోహన్‌రెడ్డిలదేనని దుయ్యబట్టారు. బిజెపితో జతకట్టిన టిడిపికి... విలువ ఆధారిత పన్నును రద్దు చేసే అర్హత, దమ్ము లేదన్నారు.ఇంటి పన్ను, చెత్త పన్ను ఇతర భారాలపై నిలదీసి, ప్రజలకు అండగా నిలిచే సిపిఎం, కమ్యూనిస్టులకు ఓటు వేయాలని కోరారు. అసెంబ్లీలో కమ్యూనిస్టులకు ప్రాతినిధ్యం ఉండాలనే పిలుపుకు స్థానికులు స్పందించారన్నారు. కొత్తగా నిర్మించే ఇళ్లపై ఆస్తి విలువను బట్టి భారీగా పన్ను విధిస్తున్నారన్నారు. ఇంటి యజమానులపైనే కాకుండా అద్దెకు వున్న వారిపై ఈ భారం పరోక్షంగా పడుతుందన్నారు. రోడ్లపై అమ్ముకునే చిరు వ్యాపారుల వద్ద కూడా సంవత్సరానికి రూ.1800 నుండి రూ.3,600 వరకు చెత్త పన్ను వసూలు చేయడం దారుణమన్నారు. చిన్న మధ్యతరగతి వ్యాపారుల నుండి వేల రూపాయలు చెత్త పన్ను బలవంతంగా వసూలు చేస్తున్నారన్నారు. ఈ పాదయాత్ర, ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్ శ్రీనివాస్, కోట కళ్యాణ్, నాయకులు ఎన్‌సిహెచ్ సుప్రజ, మురళి, జి నటరాజ్, వెంకటేశ్వర రావు, ఆశ, సాగర్, చారి, రాజాలు పాల్గొన్నారు.

# పలుచోట్ల హోలీ సంబరాలు

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** విజయవాడ నగరంలో హోలీ సంబరాలు ఉత్సాహంగా జరిగాయి. బందరు రోడ్డు సమీపంలో ఉన్న వజ్ర గ్రౌండ్స్‌లో క్లౌడ్ 9 కలర్‌ఫెస్ట్ పేరుతో నిర్వహించిన సంబరాల్లో నగరంలోని యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చిన్నా పెద్ద తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు పూసుకుని కేరింతలు కొట్టారు. రంగులతో ఆడుకుంటూ ఆనందించే ఏకైక పండుగ హోలీ. ప్రతి సంవత్సర పాల్గుణ శుద్ధ పౌర్ణమి నాడు హోలీని జరుపుకుంటారు.



విజయవాడ వజ్ర గ్రౌండ్స్‌లో క్లౌడ్ 9 కలర్ ఫెస్ట్ పేరుతో నిర్వహించిన సంబరాలు ఉత్సాహంగా సాగాయి. యువతీ యువకులు చిన్నారులు పెద్ద ఎత్తున తరలివచ్చి హోలీ వేడుకలను జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు జల్లుకుంటు సంతోషంగా గడిపారు. డీజే పాటలకు స్టెప్పులు వేస్తూ ఉత్సాహం చూపారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాటర్ ఫౌంటైన్‌లో చిన్నారులు కేరింతలు కొట్టారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఈశ్వర కోలా మాట్లాడుతూ మొదటి సారి తాము ఈవెంట్‌ను విజయవాడలో ఏర్పాటు చేశామని అపూర్వ స్పందన వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మధు కోలా పాల్గొన్నారు. **మైలవరం :** హోలీ వేడుకలను సోమవారం మైలవరంలో ఘనంగా నిర్వహించారు. ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రంగు నీళ్లతో ఒకరిపై ఒకరు చల్లుకొని తన అభిమానాన్ని చాటుకున్నారు. చిన్నారులు సైతం ముఖాలపై రంగులు ఒకరిపై ఒకరు పోసుకొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. **భవానీపురం :** హోలీ పండుగ వేడుకల్లో జనసేన విజయవాడ నగర అధికార ప్రతినిధి, ఐజా గ్రూప్ చైర్మన్ షేక్ గయాసుద్దీన్ (ఐజా) పాల్గొని సందడి చేశారు. సోమవారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో జరిగిన రంగుల పండుగ హోలీ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఆయా ప్రాంతాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గయాసుద్దీన్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అందరూ హోలీ పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. విజయవాడ నగర ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాయాసుద్దీన్ అభిమానులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** గోర్ భాయ్ సేవా సంఘం జగ్గయ్యపేట వారి ఆధ్వర్యంలో అధ్యక్ష, కార్యదర్శులు లాహోరీ బద్దు నాయక్, లావుడియా చిట్టిబాబు సమక్షంలో పట్టణంలోని మార్కెట్ యార్డులో సోమవారం హోలీ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రభుత్వ అడ్వకేట్ దిలీప్ నాయక్, ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ ట్రైబల్ కార్పొరేషన్ కమిటీ సభ్యులు వడితీయ శంకర్ నాయక్ పాల్గొన్నారు. ఈ హెూలీ పండుగలో వారు భాగస్వాములై గిరిజనుల అభివద్ధికి ప్రభుత్వం చేసే కార్యక్రమాల గురించి వివరించారు.

## సౌత్‌జోన్ ఓపెన్ ఆర్చరీ పోటీల్లో
## ఎపి క్రీడాకారుల సత్తా

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :**

తమిళనాడులోని సాయిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న కేలో ఇండియా యన్‌టిపిసి సౌత్‌జోన్ ఓపెన్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో రాష్ట్ర జట్టు ఛాంపియన్‌షిప్‌గా నిలిచిందని చెరుకూరి ఓల్గా ఆర్చరీ అకాడమి అధ్యక్షులు చెరుకూరి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్/ జట్టు నుండి ప్రాతినిధ్యం వహించిన చెరుకూరి ఓల్గా ఆర్చరీ అకాడమి క్రీడాకారులు రికర్వ్, కాంపౌండ్ విభాగాలలో సత్తా చాటి ఛాంపియన్‌గా నిలిచారన్నారు. రికర్వ్ మహిళల విభాగంలో కొండపావులూరి యుక్తశ్రీ, ప్రథమ స్థానం సాధించి ఛాంపియన్‌గా నిలిచిందన్నారు. కాంపౌండ్ పురుషుల విభాగంలో కుందేరు వెంకటాద్రి ప్రథమ స్థానం సాధించి పురుషుల విభాగంలో చాంపియన్‌గా నిలిచాడని తెలిపారు. టి.గణేష్ మణిరత్నం కాంపౌండ్ విభాగం, పురుషుల విభాగంలో మూడవ స్థానం సాధించినట్లు తెలిపారు. కర్రి సుష్మిత్ కాంపౌండ్ మహిళా విభాగంలో మూడవ స్థానం సాధించి కాంస్య పతకాన్ని కైవశం చేసుకున్నట్లు తెలిపారు. రికర్వ్ పురుషుల విభాగంలో జి.బైరాగినాయుడు రెండవ స్థానం సాధించి రజత పతకం సాధించినట్లు తెలిపారు.

